News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :340 | ఖమ్మం | శనివారం,జనవరి 20, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# గ్రీన్ ఫీల్డ్ వంతెన వద్ద ఉద్రిక్తత

- రెండు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదంటు బోరున ఏడ్చిన కార్మికులు
- కూలిన గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన ఘటన లో భాదితులకు న్యాయం చేయాలి
- వంతెన వద్ద ఉన్న కార్యాలయాన్ని ముట్టడించిన నాయకులు
- కార్యాలయం ముందు బైఠాయించి న నాయకులు
- కుప్పకూలిన గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన.. పలువురి తీవ్రగాయాలు..



సి కె న్యూస్ హైదరాబాద్: ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిలో భాగంగా వైరా మండలం సోమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయింది. నివేదికల ప్రకారం.. అండర్‌పాస్‌కు ఇరువైపులా వంతెన కాంక్రీట్ స్లాబ్‌ను మధ్యాహ్నం వేశారు. సాయంత్రం కూలీలు రోజు పని ముగించుకుని వెళ్లే సరికి స్లాబ్‌కు మద్దతుగా ఉన్న స్కాఫోల్డింగ్, మెటల్ షీట్లు కూలిపోయాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు స్వల్ప గాయాలతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.


వివరాలు 2లో..

## దుమ్ముగూడెం మండలంలో
## స"హ" చట్టానికి తూట్లు

- జూలైలో వచ్చిన దరఖాస్తుకు జనవరిలో మెమో జారీ
- విధుల్లో లేనప్పటి తారీఖు సంతకం చేసిన ప్రస్తుత తహశీల్దార్
- దరఖాస్తు చేసి ఆర్నెళ్ళు దాటినా సమాచారం ఇవ్వట్లే
- సమాచారం ఇవ్వకపోగా డబ్బు కట్టాలంటూ మెమో

(సి.కె న్యూస్):- సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి ఏండ్లు గడుస్తున్నా అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నానా పాట్లు పడుతున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం సమాచార హక్కు చట్టంపై దృష్టి సారించకపోవడంతో మండల స్థాయి అధికారులు సమాచార దరఖాస్తులను బుట్ట దాఖలు చేస్తున్నారు. ఉన్నా లేనట్లుగానే ఉన్న సమాచార

వివరాలు 2లో..



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
రెవిన్యూ శాఖ
తహశీల్దార్ వారి కార్యాలయము : దుమ్ముగూడెం

ఆర్.సి. నెం.బి / 07 / 2024 — తేది : 16 . 08..2023

మెమో

విషయము : - సమాచార హక్కు చట్టము – 2005-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – భద్రాచలం డివిజన్ దుమ్ముగూడెం మండలము లోని కె. లక్ష్మీపురం , పై. జిన్నెలగూడెం , లింగాపురం , సీతానగరం , గౌరారం , పైదిగూడెం మరియు జడ్ వీరభద్రపురం రెవిన్యూ గ్రామములు రికార్డుల వివరములు శ్రీ జి. కిషోర్ కుమార్ ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ & క్రైమ్ కంట్రోలర్ కౌన్సిల్ మెంబర్ గారు సమాచారచట్టములో కోరిన విషయములో రిపోర్టు జారీ చేయుట గురించి.

సందర్భము : - A/o శ్రీ జి. కిషోర్ కుమార్ ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ & క్రైమ్ కంట్రోలర్ కౌన్సిల్ మెంబర్ నివాసం బోదు, టేకులపల్లి మండలము , గారి దరఖాస్తు తేది :.27 07..2023.

@@@

పై సందర్భమును పురస్కరించుకొని శ్రీ జి. కిషోర్ కుమార్ ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ & క్రైమ్ కంట్రోలర్ కౌన్సిల్ మెంబర్ నివాసం బోదు గ్రామము , టేకులపల్లి మండలము గారికి తెలియ జేయునది ఏమనగా మీరు కోరిన సమాచారము రికార్డు నకల్లు పొందుటకు ఈ దిగువున తెల్పిన విధముగా జిరాక్స్ ఖర్చుల నిమిత్తం శ్రీయుత తహశీల్దార్ దుమ్ముగూడెం పేరున డి.డి. రూపములో పైకం చెల్లించినచో మీకు సమాచారము తెల్పనైనది.

| వరుస నెం | రెవిన్యూ గ్రామము పేరు | పేజీల సంఖ్యా | మొత్తం రూ. |
| --- | --- | --- | --- |
| 1 | కె. లక్ష్మీ పురం | 07 | 35 |
| 2 | పి. జిన్నెలగూడెం | 395 | 1975 |
| 3 | లింగాపురం | 119 | 595 |
| 4 | సీతానగరం | 24 | 120 |
| 5 | గౌరారం | 183 | 915 |
| 6 | పైడి గూడెం | 71 | 355 |
| 7 | జడ్. వీర భద్రాపురం | 08 | 40 |
| | | 807 | 4035 |

16/08/23
ప్రజా సమాచార అధికారి & తహశీల్దార్
దుమ్ముగూడెం

TO
శ్రీమతి A/o శ్రీ జి. కిషోర్ కుమార్ ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ & క్రైమ్ కంట్రోలర్ కౌన్సిల్ మెంబర్ నివాసం బోదు, టేకులపల్లి మండలము , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి తగు సమాచారము నిమిత్తం పంపనైనది.




## రూ.40 వేల కోట్ల పెట్టుబడులు..
## 35 వేలకు పైగా కొలువులు

ప్రపంచ దిగ్గజ కంపెనీలన్నీ తెలంగాణ వైపే

ఇన్వెస్ట్‌మెంట్ ల ఆకర్షణలో రాష్ట్రం సరికొత్త రికార్డు

సీకే న్యూస్ హైదరాబాద్ : ఇన్వెస్ట్‌మెంట్లను ఆకర్షించటంలో తెలంగాణ సరికొత్త రికార్డు నెలకొల్పింది. దేశంలోనే మొట్టమొదటి గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రం

వివరాలు 2లో..



## ప్రతి మండలంలో స్కిల్ డెవలప్‌మెం ట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

సీకే న్యూస్ హైదరాబాద్ : స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామన్నారు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. జనవరి 19వ తేదీ శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొత్తగూడలోని నేషనల్



వివరాలు 2లో..

## సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణం



సీకే న్యూస్ హైదరాబాద్ : సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరిగిందన్నారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జనవరి 19వ తేదీ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉత్తమ్

వివరాలు 2లో..

# గ్రీన్ ఫీల్డ్ వంతెన వద్ద ఉద్రిక్తత





- మొదటి పేజి తరువాయి

స్కాఫోల్డింగ్‌ను ఏర్పాటు చేయడంలో లోపాలే ఈ ఘటనకు కారణమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనా×%) నిర్వహిస్తోంది. ఈ వంతెనకు సంబంధించిన స్లాబ్ పిల్లర్లు మాత్రం యధావిధిగా ఉన్నాయనీ, నిర్మాణ లోపంతోనే స్లాబ్ వేస్తుండగానే వంతెన కుప్ప కూలిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. వంతెన కూలి పోయిన సమయంలో ఆ ప్రాంతంలో స్థానికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణాన్ని ఐదు సివిల్ ప్యాకేజీలుగా విభజించారు, ప్యాకేజీ-1ని అమలు చేసే బాధ్యత ఢిల్లీలో ఉన్న %ఎ+% ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్‌తో ఉంది. ఈ సంస్థ గంగా ఎక్స్‌ప్రెస్‌వే అభివృద్ధి కోసం అదానీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది.

**వలస కూలీలు నాయకులపై చెయ్యి చేసుకున్న సిబ్బంది**

ఘటన స్థలాన్ని చేరుకున్న నాయకులు వంతెన కూలిన ఘటన కు కారణాలు ఏంటని తెలుసుకునేందుకు ప్రయత్నించగా పట్టించుకోని సిబ్బంది వలస కూలీలకు దెబ్బలు తగిలిన సరి అయిన చికిత్స అందించలేదని రెండు మూడు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వలేదని బోరున ఏడ్చిన కూలీలు వారి గోడు చెప్పుకుంటున్నా కూలీలను బెదిరించి మీరు ఇక్కడ ఉండొద్దు అంటు వారిని గేటు బయటకు సిబ్బంది నెట్టివేశారు వారిని ఎందుకు బయపెడుతున్నారు అడ్డుకున్న నాయకులపై సైతం చెయ్యి చేసుకున్న సిబ్బంది దానితో కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఎం నాయకులు వారికి న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని నాయకులు నిరసనకు దిగారు ఘటన స్థలానికి ఎస్సై మెడ ప్రసాద్ వారి సిబ్బంది తో చేరుకొని సబ్బందిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన ను విరమిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీకాంత్ పొన్నం వెంకటేసార్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా వీరభద్రం బొంతు రాంబాబు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు...

# దుమ్ముగూడెం మండలంలో స"హ" చట్టానికి తూట్లు

- మొదటి పేజి తరువాయి

కమిషనర్లు ఇప్పటి వరకూ చట్టం అమలు కోసం తీసుకున్న చర్యలు శూన్యం. ప్రస్తుతం సమాచార కమీషన్ కూడా ఖాళీ అవడంతో సమాచార హక్కు చట్టంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగిన అధికారులు కూడా లేరంటే నమ్మశక్యం కాని విషయం. సమాచార దరఖాస్తులు ఎన్నొచ్చినా పౌర సమాచార అధికారులు వాటిని పక్కన పెట్టేస్తున్నారు. నెలల తరబడి అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం ఉండడం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. దరఖాస్తు చేసి ఆరు నెలల కావస్తున్నా సమాచారం మాత్రం ఇవ్వడంలేదు. పైపెచ్చు ఆరు నెలలు ఆలస్యంగా చేసింది చాలక కోరిన సమాచారానికి ఇప్పుడు లెక్కలు వేసి సమాచార నిబంధనలకు విరుద్ధంగా మెమోలు జారీ చేస్తున్నారు.

**ఆరు నెలలుగా మోక్షం పొందని సమాచార దరఖాస్తు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఆరు నెలల క్రితం నమోదు చేసిన సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు ఇప్పటికీ సమాచారం ఇవ్వడం లేదు అధికారులు. మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాలు వారీగా కొన్ని ప్రభుత్వ భూములు రికార్డు అయిన సర్వే నంబర్లకు సంబంధించిన రెవెన్యూ దస్త్రాలు కావాలని జిల్లాకు చెందిన అంతర్జాతీయ మానవ హక్కులు మరియు నేర నిరోధక సంస్థ సభ్యుడైన గంగాధర కిశోర్ కుమార్ పోయిన సంవత్సరం జూలైలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశాడు. ఇక అప్పటి నుండి ఇప్పటి వరకూ సమాచారం ఇవ్వనేలేదు. కార్యాలయం చుట్టూ తిరుగుతూ అలసిపోవడం తప్ప అధికారుల్లో ఏ మార్పు రాలేదు. రేపు మాపు అంటూ కాలయాపన చేయడం రివాజుగా మారింది. అధికారులను ఫోన్ లో సంప్రదించినా లేక స్వయంగా కార్యాలయానికి వెళ్లినా ఒకటే సమాధానం. రెండు రోజుల్లో ఇస్తామని చెప్పడమే కానీ కార్యాలయం నుండి ఒక్క రికార్డు కూడా బయటకు రాలేదు. పోయినేడాది దరఖాస్తు చేసిన నాటి నుండి ఇద్దరు తహాశీల్దార్లు మారి ప్రస్తుతం మూడవ తహాశీల్దార్ విధులు నిర్వహిస్తున్నాడు. ముగ్గురు తహాశీల్దార్లు మారినా సమాచార దరఖాస్తుకు మోక్షం కలగలేదు. ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలంలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా బదలాయింపులు జరుగుతున్నాయని ఎప్పటి నుంచో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దాఖలైన సమాచార దరఖాస్తుకు నెలలు గడిచినా సమాచారం ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

**జనవరిలో మెమో జారీ - తారీఖు మాత్రం ఆగష్టు నెలది:**

సమాచారం ఇవ్వకుండా వేధించడం ఒక ఎత్తైతే నిబంధనలకు విరుద్ధంగా మెమో జారీ చేయడం ఇంకొక ఎత్తు. ఇక్కడ సమాచార దరఖాస్తు విషయమై ఉత్తర్వులు ఇవ్వడం తప్పు కాదు కానీ దీని విషయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు పాటించలేదు. సమాచార దరఖాస్తు పోయినేడాది జులై నెలలో అప్పటి తహాశీల్దార్ మణిధర్(ఎఫ్.ఏ.సి) హయాంలో చేయబడింది. ఎన్నికల హడావుడిని కారణంగా చూపిస్తూ ఆయన సమాచారం ఇవ్వడంలో కాలయాపన చేశాడు. ఆతరువాత దుమ్ముగూడెం మండలంలో శిరీష తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టినా సమాచార దరఖాస్తు విషయంలో ఎలాంటి పురోగతి లేదు. ఇక ఆ తరువాత చంద్ర శేఖర్ రావు దుమ్ముగూడెం మండలానికి తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. సమాచార దరఖాస్తు విషయంలో అధికారులను విచారిస్తే ఆరు నెలలకు నిబంధనలు గుర్తుకొచ్చాయి. దరఖాస్తుదారుడు కోరిన సమాచారం ఇవ్వడానికి డబ్బులు చెల్లించాలి అంటూ హడావుడిగా మెమో జారీ చేశారు. దరఖాస్తు చేసింది పోయినేడాది జూలైలో కాగా ఆ తరువాత నెలలోని అంటే ఆగష్టు నెలలోనే ఇచ్చినట్లు మెమో తయారు చేశారు. కానీ మెమో దరఖాస్తు దారుడికి ఇచ్చింది మాత్రం జనవరి పదమూడున. సంతకం చేసింది ప్రస్తుతం విధుల్లో ఉన్న తహాశీల్దార్ చంద్ర శేఖర్ రావుది. ఎగ్జిగ్యుటివ్ మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న తహాశీల్దార్ పొరపాటుగా ఈ పని చేశారంటే ఎలా నమ్మగలం. సమాచారం ఇవ్వడంలో జరిగిన ఆలస్యానికి సమాచార హక్కు చట్టం నిబంధనల ప్రకారం ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి ఉండగా దీనికి విరుద్ధంగా కోరిన సమాచారం పొందడానికి నాలుగువేల రూపాయలు చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరం.

**సెక్షన్ 7(6) ను నీరుగారుస్తున్న అధికార యంత్రాంగం**

సమాచార హక్కు చట్టం ప్రకారం ఒక వ్యక్తి సమాచారం కోసం దరఖాస్తు చేసినప్పుడు చట్టంలోని నిబంధనల ప్రకారం ముప్పై రోజులలో సదరు వ్యక్తికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ కోరిన సమాచారం తృతీయ పక్షానికి చెందిన సమాచారం అయితే సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం ఐదు రోజులలో తృతీయ పక్షానికి సమాచార దరఖాస్తుకు సంబంధించిన అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేయాలని నోటీసులు జారీ చేయాలి. ఒకవేళ వారి నుండి ఎటువంటి అభ్యంతరాలు లేకుంటే కోరిన సమాచారం ఇవ్వవచ్చు. అలా కాకుండా కోరిన సమాచారం ఇవ్వడానికి ఖర్చులు ఏమైనా ఉంటే సెక్షను 7(1) ని అనుసరించి వాటిని లెక్కించి దరఖాస్తు అందిన ఐదు రోజుల్లో సదరు దరఖాస్తుదారునికి మెమో ఇవ్వవచ్చు. ఇలా జరిగిన పక్షంలో సమాచారం ఇవ్వడానికి ఉన్న ముప్పై రోజుల నుండి ఈ ఐదు రోజులు మినహాయిస్తారు. అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన సమాచారం ఇవ్వడంలో అనవసర కాలయాపన జరిగినప్పుడు లేక చట్టంలో నిర్దేశించిన విధంగా సరైన సమయానికి సమాచారం ఇవ్వడంలో అధికార యంత్రాంగం విఫలమైనప్పుడు సమాచార హక్కు చట్టం సెక్షను 7(6) ప్రకారం కోరిన సమాచారం మొత్తాన్ని ఉచితంగా అందించాలి. ప్రస్తుతం దుమ్ముగూడెం మండల తహాశీల్దారు కూడా నిబంధనలు పాటించడంలో విఫలమై ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి ఉంది. కానీ దీన్ని అధిగమించడానికి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఆయన విధుల్లో లేనప్పటి దరఖాస్తుపై సంతకం తారీఖు అయితే వేశాడు గానీ... దాన్ని ఈ సంవత్సరం దరఖాస్తుదారుడుకి అందజేశారు. కేవలం ఒక్క సమాచార దరఖాస్తు విషయంలోనే ఇలా తారీఖులు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుంటే ఇక రోజువారీ పనుల్లో ఇంకెన్ని అక్రమాలు జరుగుతున్నాయో ఆలోచించాల్సిన విషయమే. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సమాచార హక్కు చట్టం బలోపేతానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణం

- మొదటి పేజి తరువాయి

కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటి పారుదల ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు భట్టీ విక్రమార్క, పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. సీతారామ ప్రాజెక్టులో భారీ కుంభకోణానికి పాల్పడినట్లు చెప్పారు. స్వతంత్ర భారతంలో ఇంత పెద్ద తప్పిదం ఎప్పుడూ జరగలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్ట్ ఖర్చు భారీగా పెంచారని తెలిపారు. 2014 లో మరో 14వందల కోట్లు ఖర్చు చేస్తే అయిపోయే ప్రాజెక్టు పదేళ్లు అయినా పూర్తి కాలేదన్నారు. 7వేల ఐదు వందల కోట్ల రూపాయలు అదనంగా కర్చు చేశారని తెలిపారు. 3లక్షలకు పైగా ఆయకట్టుకు నీళ్ళు అప్పుడే వచ్చేదని...కానీ ఇప్పటికీ ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వలేదని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు మొత్తం 18వేల కోట్లకు అంచనా వ్యయాన్ని పెంచారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుందే నీళ్ల కోసమని.. కానీ, గత బీఆర్ఎస్ సర్కార్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా.. అక్కరకు రానీ కాళేశ్వరాన్ని కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టుపేరు చెప్పి రూ.18 వేల కోట్లకు అంచనా వ్యయం పెంచారని.. కొత్త ఆయకట్టు కింద ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదన్నారు. సీతమ్మ బ్యారేజీకి నీటిని అందించేందుకు రూ.3వేలకు కోట్లకు పైగా ప్రాజెక్టు ఖర్చు అంచనా వేశారని... కానీ ఖర్చు చేసింది మాత్రం రూ.4వేల కోట్లే అని తెలిపారు . రీడిజైన్ పేరుతో ఒక్క ఎకరానికి నీరు అందివ్వలేదన్నారు. మొదటి మూడు సంవత్సరాల్లో సంవత్సరానికి 500 కోట్లు ఖర్చు చేస్తే వేల ఎకరాలకు నీరు వచ్చేదని..కానీ కేసీఆర్ ప్రభుత్వం అలా చేయలదని మంత్రి భట్టి చెప్పారు.

## రూ.40 వేల కోట్ల పెట్టుబడులు..

# 35 వేలకు పైగా కొలువులు

- మొదటి పేజి తరువాయి

ప్రపంచ వేదికపై ప్రత్యేకతను చాటుకుంది. దావోస్ లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీలన్నీ భారీగా పెట్టుబడులకు తమ ఆసక్తి ప్రదర్శించాయి. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా తెలంగాణకు భారీ పెట్టుబడుల వరద వెల్లువెత్తింది. దాదాపు రూ.40 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. దావోస్ లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ వేదికగా 2020లో రూ.500 కోట్లు, 2022 లో రూ.4,200 కోట్లు, 2023లో రూ.21వేల కోట్ల పెట్టుబడులు రాగా.. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ రెండు నెలల వ్యవధిలోనే అంతకు రెట్టించిన పెట్టుబడులు (దాదాపు రూ.40 వేల కోట్లు) రాష్ట్రానికి తరలివచ్చాయి. వీటితో 35 వేలకు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. టాటా గ్రూప్, అదానీ, జిందాల్, గోడి ఇండియా, వెబ్ వెర్క్స్, ఆరాజెన్ లైఫ్ సైన్సెస్, గోద్రెజ్ ఇండియా, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, ఊబర్, క్యూ సెంట్రియో, ఓ9 సొల్యూషన్స్ లాంటి దిగ్గజ కంపెనీలన్నీ తెలంగాణలో వివిధ రంగాల్లో తమ ప్రాజెక్టుల స్థాపన, విస్తరణకు ముందుకొచ్చాయి.

# ప్రతి మండలంలో స్కిల్ డెవలప్‌మెం ట్ సెంటర్ ఏర్పాటు చేస్తాం

- మొదటి పేజి తరువాయి

అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ క్యాంపస్ లో నిర్వహించిన 45వ న్యాక్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి న్యాక్ వైస్ చైర్మన్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఫ్యూచర్ కన్‌స్ట్రక్షన్ అకాడమీతోపాటు స్కిల్ డెవలప్ మెంట్ సెక్టార్స్, ఓల్డ్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేయాలంటుకొంటున్నామని తెలిపారు. అలాగే, కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీ ప్రపోజల్ కూడా వుందని.. దీనిపై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో 10వేల మందికి టీఎస్సీ ద్వారా ట్రైనింగ్ ఇస్తామని చెప్పారు. ఒకేషనల్, పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీల వారికి టెక్నికల్ గా సపోర్ట్ చేయడం కోసం సుదీర్ఘంగా చర్చించామన్నారు. న్యాక్ ప్రాపర్టీ మిస్ యూజ్ అవ్వకుండా, లీజ్ తీసుకున్నవారు ప్రాపర్ గా ఉపయోగించుకునే విధంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వంలో దుబాయ్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తప్పుడు ప్రచారం చేశారని.. దుబాయ్ కంపెనీతో ఎలాంటి ఎంవోయూ కాలేదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటుపై సీఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. అందులో కమర్షియల్ యాక్టివిటీస్ జరిగితే చర్యలు తీసుకుంటామని.. ఓన్లీ ట్రైనింగ్ సెంటర్ పర్పస్ గా ట్రైనింగ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంతో ప్రతీ సంవత్సరం రెండు లక్షల మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. నిరుద్యోగుల కోసం మండలానికొక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా మొదటిగా మహబూబ్ నగర్ లేదా నల్గొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలనుకొంటున్నామని మంత్రి వెంకట్ రెడ్డి చెప్పారు.

# 22న సోమవారం బ్యాంకులకు సెలవు ఉందా లేదా..!




అయోధ్యలో రాముడికి ప్రాణ ప్రతిష్ఠ జరగబోతుంది.. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం సగం రోజు సెలవు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతోపాటు.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉదయం పూట అధికారికంగా సెలవు ప్రకటించింది ప్రభుత్వం. మధ్యాహ్నం నుంచి ఆఫీసులు పని చేయనున్నాయి.. ఇదంతా సరే.. ఆ రోజు అంటే జనవరి 22వ తేదీన బ్యాంకులు పని చేస్తాయా లేదా.. బ్యాంకులు ఉంటాయా లేదా.. బ్యాంకులకు సెలవు ఉందా లేదా.. ఉంటే సగం రోజు ఉంటుందా.. మధ్యాహ్నం నుంచి బ్యాంకులు ఓపెన్ అవుతాయా.. ఈ విషయాలపై క్లారిటీ ఇవ్వలేదు బ్యాంకులు. కేంద్రం బాటలోనే ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో అర పూట సెలవు ఇచ్చాయి. ఇందులో రాజస్థాన్, త్రిపుర, ఒడిశా, గుజరాత్, అసోం రాష్ట్రాలు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అదే విధంగా బ్యాంకులు కూడా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సగం రోజు సెలవు అంటే.. జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల తర్వాతనే కేంద్ర ప్రభుత్వం ఆఫీసులు పని చేస్తాయి. ఇళ్ల దగ్గర అయోధ్యలోని రాములోరి విగ్రహ ప్రతిష్ట చూసి.. భోజనాలు చేసి ఆఫీసులకు వస్తారన్న మాట. ఆ రోజు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయాలని ఇప్పటికే హిందూ సంస్థలు ప్రకటించాయి.. అయోధ్య రాములోరి కోసం ఆ రోజు బ్యాంకులు సెలవు ఇస్తాయా లేదా.. సగం రోజు అయినా అనేది ఇప్పుడు కస్టమర్లకు వస్తున్న ప్రశ్నలు..

## బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భర్త మృతి



కరీంనగర్: చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె భర్త బొడిగె గాలన్న మృతి చెందారు. జనవరి 19వ తేదీ శుక్రవారం సాయంత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బొడిగె గాలన్న కన్నుమూశారు. దీంతో పలువురు రాజకీయ ప్రముఖులు గాలన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆయన మృతిపై సంతాపం తెలిపారు. బొడిగె గాలన్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావం నుంచి పని చేశారని, శంకరపట్నం జడ్పీటీసీగా, చొప్పదండి ఎమ్మెల్యేగా పనిచేసిన తన సతీమణి శోభక్కకు అండగా ఉండి పనిచేసారని గుర్తు చేశారు వినోద్.

గాలన్న చిన్నతనం నుంచే పేదప్రజల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు వామపక్ష పార్టీలలో పని చేశారని, గాలన్న మృతి తీరని లోటన్నారు. బొడిగె గాలన్న భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామమైన సైదాపూర్ మండలం వెంకటేశ్వర్ల పల్లెకు తరలించారు. రేపు ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన శోభక్క.. ఆ తర్వాత బీజేపీ పార్టీలో చేరారు. గత నవంబర్ లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఆమె ఓడిపోయారు.

# గ్రీన్ ఫీల్డ్ వంతెన వద్ద ఉద్రిక్తత

- రెండు నెలలుగా జీతాలు ఇవ్వడంలేదంటు బోరున ఏడ్చిన కార్మికులు
- కూలిన గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన ఘటన లో భాదితులకు చేయాలి
- వంతెన వద్ద ఉన్న కార్యాలయాన్ని ముట్టడించిన నాయకులు
- కార్యాలయం ముందు బైఠాయించి న నాయకులు
- కుప్పకూలిన గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన.. పలువురి తీవ్రగాయాలు..



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిలో భాగంగా వైరా మండలం సోమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయింది.
నివేదికల ప్రకారం.. అండర్‌పాస్‌కు ఇరువైపులా వంతెన కాంక్రీట్ స్లాబ్‌ను మధ్యాహ్నం వేశారు. సాయంత్రం కూలీలు రోజు పని ముగించుకుని వెళ్లే సరికి స్లాబ్‌కు మద్దతుగా ఉన్న స్కాఫోల్డింగ్, మెటల్ షీట్లు కూలిపోయాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది కార్మికులు స్వల్ప గాయాలతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.
స్కాఫోల్డింగ్‌ను ఏర్పాటు చేయడంలో లోపాలే ఈ ఘటనకు కారణమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనా×%) నిర్వహిస్తోంది. ఈ వంతెనకు సంబంధించిన స్లాబ్ పిల్లర్లు మాత్రం యధావిధిగా ఉన్నాయనీ, నిర్మాణ లోపంతోనే స్లాబ్ వేస్తుండగానే వంతెన కుప్ప కూలిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. వంతెన కూలి పోయిన సమయంలో ఆ ప్రాంతంలో స్థానికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణాన్ని ఐదు సివిల్ ప్యాకేజీలుగా విభజించారు, ప్యాకేజీ-1ని అమలు చేసే బాధ్యత ఢిల్లీలో ఉన్న %ఎ+% ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్‌తో ఉంది. ఈ సంస్థ గంగా ఎక్స్‌ప్రెస్‌వే అభివృద్ధి కోసం అదానీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ద్వారా ఒప్పందం కుదుర్చుకుంది.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోండి

- 20.21 తేదీలలో సంబంధిత పోలింగ్ బూతుల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం
- ఒక్కరికి రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే చట్టరీత్యా నేరం రుజువైతే ఒక సంవత్సరం జైలు శిక్ష పడే అవకాశం
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఆర్డీఓ వెంకట మాధవరావు



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 19:( సి కే న్యూస్)** శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో షాద్ నగర్ ఆర్డీఓ వెంకట మాధవరావు,ఫరూక్ నగర్ తాసిల్దార్ పార్థ సారధితో హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఆర్డీఓ వెంకట మాధవరావు మాట్లాడుతూ.. ఓటరు సంక్షిప్త సవరణ 2024లో భాగంగా ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు షాద్ నగర్ నియజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2024 జనవరి 1 ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న అభ్యంతరాలు, దరఖాస్తులు పరిశీలించి 8న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.
నియోజకవర్గంలో 252 పోలింగ్ బూతులు ఉన్నాయని ఇందులో పురుష ఓటర్లు 1,19,698 మంది అదేవిధంగా మహిళా ఓటర్లు 1,18,233 మంది ఉన్నారని తెలిపారు. థర్డ్ జెండర్ 14 మంది మొత్తం కలిపి 237,945 మంది ఓటర్లు నియోజకవర్గ వ్యాప్తంగా నమోదై ఉన్నాయని తెలిపారు. అయితే ఈ నెల 21, 22 శని, ఆదివారాల్లో ప్రభుత్వం ప్రత్యేక శిబిరాల ద్వారా దరఖాస్తులు, అభ్యంతరాలు ఇతర సమస్యల సంబంధించి అవకాశం కల్పించిందని తెలిపారు. ఫామ్ 6 కు సంబంధించి కొత్త ఓట్ల కోసం 6021 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇందులో ఆఫ్ లైన్ ఒకటి కాగా ఆన్లైన్ ద్వారా మిగతా దరఖాస్తులు వచ్చినట్టు ఆర్డీవో వివరించారు. అదేవిధంగా ఫామ్ 7 కోసం 3 వేల118 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. ఇందులో తప్పుగా ఉన్న ఓటర్లను తీసివేయడం, డబుల్ ఓట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 891 డబుల్ ఓట్లు ఉన్నట్టు చెప్పారు. అదేవిధంగా చనిపోయిన వారు 3976 మంది ఉన్నట్టు వివరించారు. వీటన్నిటికి సంబంధించి ఫామ్ 7 ద్వారా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ 8 ద్వారా సవరణలు, ఎపిక్ కార్డులు, అడ్రస్ బదిలీ, అదేవిధంగా పోలింగ్ బూతులు బదిలీ కూడా చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సంవత్సరంలో 4 పర్యాయాలు ఓటు నమోదుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని జనవరి 1 అదేవిధంగా ఏప్రిల్ , జూలై 1, అక్టోబర్ 1వ తేదీల్లో ఓటర్ నమోదుకు అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఇప్పుడు 20, 21 తేదీల్లో జరిగే ఓట్ల ప్రక్రియ ఎంతో కీలకమైనదని అధికారులు తెలిపారు. 20,21తేదీలలో సంబంధిత పోలింగ్ బూతుల వద్ద ప్రజలు తమకు కావలసిన సేవలు పొందవచ్చని తెలిపారు.అలాగే
ఒకేసారి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే అది నేరమని ఇది రుజువైతే చట్టరీత్యా చర్యలు ఉంటాయని, అదేవిధంగా ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, జరిమానా కూడా విధించే అవకాశం ఉందని ఫరూక్ నగర్ తాహసిల్దార్ పార్థసారధి తెలిపారు. అలా రెండు చోట్ల ఓటు ఉన్నవారు ఎవరైనా ఉంటే ఫామ్ 7 ద్వారా దరఖాస్తు చేసుకొని డూప్లికేట్ వెంటనే తీసివేయాలని సూచించారు. ఇప్పటి వరకే ఫోటో ద్వారా సాంకేతిక పరిజ్ఞానంతో డూప్లికేట్ ఓట్లు తీసివేయడం జరుగుతుందని ఒకవేళ అలా కూడా కుదరని ఎడల ప్రతి ఒక్కరు బాధ్యతగా ఒక ఓటు మాత్రమే కలిగి ఉండాలని సూచించారు..

# మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు

- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సీకే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్:**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా కు ఇన్చార్జిగా నియమితులైన కొండ సురేఖకు శుభాకాంక్షలు తెలుపుతూ
మల్లన్నసాగర్ నుండి నీటి విడుదలకు సానుకూలంగా స్పందించిన మంత్రి సురేఖ
మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ
సాగునీటి అవసరాల కోసం మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయాలని కోరగా వెంటనే స్పందించి అంగీకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గురువారం వరంగల్ లో మంత్రి నివాసంలో కలిసి తొగుట మండలం ఎల్లారెడ్డిపేట, బండారుపల్లి తదితర గ్రామాల్లో సాగునీటి అవసరాల కోసం మల్లన్నసాగర్ నుండి నీటిని విడుదల చేయాలని జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి మూడు నాలుగు రోజుల్లో సాగునీరు విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, వారం రోజుల క్రితం ఎల్లారెడ్డిపేట గ్రామ రైతులు తనను కలిసి తమ పంట పొలాలకు యాసంగి లో సాగునీటి కొరత ఉందని, రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి మరింత పెరిగే అవకాశం ఉంటుందని, పంటలు ఎండిపోకుండా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయించి తమకు న్యాయం చేయాలని కోరారని, రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేయగా మరో మూడు, నాలుగు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రైతుల సమస్యలకు స్పందించి నీటిని విడుదల చేస్తామని మంత్రి ప్రకటించడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. దుబ్బాక ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి నియోజకవర్గ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ని కలిసిన వారిలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో పాటు సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ఉన్నారు.

# వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో తల్లాడకు ఈసారైనా చోటు దక్కేనా..

చైర్మన్ రేసులో వడ్డే రామారావు, నాగిరెడ్డి, మల్లికార్జున్ రావు, జోసెఫ్..





**జనవరి,19 తల్లాడ, సీకే న్యూస్ ప్రతినిధి, విజయ్:** వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈసారైనా తల్లాడ మండలానికి దక్కుతుందో.. లేదోనని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వైరా మార్కెట్ కమిటీ యార్డు పరిధిలోని వైరా, కొనిజర్ల, తల్లాడ మండలాలు ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు, మూడు దఫాలు చైర్మన్ పదవి వైరా మండలానికి కేటాయించారు. తల్లాడకు వైస్ చైర్మన్, కొనిజర్లకు డైరెక్టర్ల పదవులను కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో ఈసారైనా తల్లాడ మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందని పలువురు నాయకులు ఆ పదవిపై ఆశలు పెట్టుకుంటున్నారు. మార్కెట్ పరిధిలో వైరా నియోజకవర్గంలో పాటు సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ ఉన్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆనాడు తల్లాడ నుండి మార్కెట్ చైర్మన్ గా దీవెల కృష్ణయ్య, దుండేటి వీరారెడ్డి తదితరులు పదవులు దక్కిన సంఘటనలు ఉన్నాయి. ఈసారి మరలా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ చైర్మన్ పదవిపై తల్లాడ మండల నాయకులు ఆశలు పెట్టుకున్నారు. తల్లాడ మండలం నుండి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అనుచరులుగా కొంతమంది నాయకులు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. కమ్మ సామాజిక వర్గం నుండి కలకోడిమ గ్రామానికి చెందిన వడ్డే రామారావు, అన్నారుగూడెం గ్రామానికి చెందిన మారేళ్ళ మల్లికార్జున రావుతో పాటు రెడ్డి సామాజిక వర్గం నుండి తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి రేసులో ఉన్నారు. అంతేకాకుండా ఎస్సీ సామాజిక వర్గం నుండి తాళ్ల జోసెఫ్ ఆశలు పెట్టుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నలుగురు ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరులుగా ఉంటూ వారి గెలుపు కోసం నిరంతరం శ్రమించారు. దీంతో వీరు ఈ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం వైరా మార్కెట్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తల్లాడ మండలానికి చైర్మన్ పదవి దక్కటం వారికి కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. కానీ ఈ చైర్మన్ పదవి ఈసారి తల్లాడ మండలానికి దక్కుతుందో.. లేదోనని తెలుసుకోవడానికి మరికొద్ది కాలం వేచి చూడాల్సిందే.





# గురుకుల ప్రవేశ పరీక్షల దరఖాస్తు గడువు పెంపు....




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19:**ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5 వ, తరగతి లో ప్రవేశానికి నిర్వహించబడే ఉమ్మడి ప్రవేశ పరీక్ష వి - టి. జి. సి. ఈ. టి -2024 కు దరఖాస్తు చేసుకొనడానికి గడువు ఈ రోజు 20 వ,తేది వరకు పొడిగించడం జరిగిందని రాజపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చార్యులు గురువారం తెలిపారు.ఈ పరీక్ష ఫిబ్రవరి 11 న, నిర్వహించడం జరుగుతుందని,సాంఘీక స%శీ%క్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో మొదటి సంవత్సరం లో ప్రవేశానికి నిర్వహించబడే ప్రవేశ పరీక్ష సి. ఓ. ఈ. సి. టి -2024 కు దరఖాస్తు చేసుకోవడానికి కూడా గడువు ఈ నెల 20 వ, తేది వరకు పొడిగించడం జరిగిందన్నారు.ఈ పరీక్ష మొదటి స్క్రీనింగ్ టెస్ట్ ఫిబ్రవరి 04 వ, తేదీన నిర్వహించబడునని తెలంగాణా సాంఘిక సక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు.

# మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యేను కలిసిన ఆర్ శంకరంపేట మండల్ సర్పంచులు



**సీకే న్యూస్ ప్రతినిధి, చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 19 :**ఈరోజు చిన్న శంకరంపేట మండల్ సర్పంచులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది వారికి శంకరంపేట మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు తన వంతు సహకారం అందించాలని కోరారు .దానికి స్పందించి నా వంతు సహకారం అందించి ప్రతి కుటుంబానికి. ఆదుకుంటానని వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి రుద్రారం సర్పంచ్ మంచాల లక్ష్మణ్. జంగారాయి సర్పంచ్ బందెల జ్యోతి ప్రభాకర్ .భాగిర్తి పల్లె సర్పంచ్ దయానంద్ యాదవ్ .మాందాపూర్ సర్పంచ్ బిక్షపతి గౌడ్ .సొసైటీ మాజీ చైర్మన్ ఆవుల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి మైనారిటీ గురుకుల పాఠశాల,కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు, కరపత్రంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ని స్థానిక రహదారి బంగ్లా లో ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల భువనగిరి నందు ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ కరపత్రంను శుక్రవారం రోజున భువనగిరి శాసనసభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలను మైనారిటీ విద్యార్థులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు.భువనగిరి నందు బాలురకు ఉచిత విద్య, హాస్టల్ వసతి ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా మంచి ఫలితాలు సాధించి, గుర్తింపు పొందింది అని కార్పొరేట్ స్థాయిలో విద్యా వసతులు ఉన్న భువనగిరి మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఫిబ్రవరి 6వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ హమీద్ పాషా , వార్డెన్ షానూర్ బాబా, వేదప్రకాష్, రహమత్ అలీ, మైనారిటీ నాయకులు మజర్, అబేద్ అలీ,తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, పొతంశెట్టి వెంకటేశ్వర్లు,బిస్కుంట్ల సత్యనారాయణ, దేవరకొండ నర్సింహచారి,చిక్కుల వెంకటేష్,చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య పై ఉన్న ప్రేమ భద్రాద్రి పై లేదా రామ...



- దక్షిణ అయోధ్యగా పిలిచే భద్రాద్రి పై పాలకుల నిర్లక్ష్యం
- భద్రాచలం సమస్యను రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనవరి 19,**తండ్రికి ఇచ్చిన మాట కోసం వనవాస బాట పట్టిన వైకుంఠ రాముడు ఈ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలలో సంచరించారని భక్తుల ప్రధాన విశ్వాసం. అందుకే రాముడు నడియాడిన ఈ ప్రాంతం దక్షిణ అయోధ్యగా పిలుస్తారు అటువంటి భద్రాచలం పై పాలకులకు ప్రేమ ఎందుకు కలగటం లేదా అన్నది ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న ప్రశ్న. ఈనెల 22వ తారీఖున అట్టహాసంగా అయోధ్య లో జరుగుతున్న రామయ్యకు ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న కార్యక్రమాన్ని వీక్షించాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు పిలుపునివ్వటమే కాక అతిరథ మహారథులకు ఆహ్వాన పత్రికలు అందించి హటహాసంగా ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. అదే సందర్భంలో హిందువులు అత్యంత పవిత్రంగా చూసే జీవనది అయిన గోదావరి తీర ప్రాంతాన తానిషా ప్రభునీ వ్యతిరేకించి మరి రామయ్య పై ఉన్న భక్తితో రామదాసు నిర్మించిన భద్రాచలం రామాలయం పై మాత్రం చూపిస్తున్న వివక్షతో ఈ ప్రాంత ప్రజలు తోపాటు దేశం లో ఉన్న రామయ్య భక్తులు సైతం అసంతృప్తిని వ్యక్తం చేస్తున్న విషయం పాలకులకు అర్థం



కావడం లేదు. రాజకీయ స్వార్థాల తో అడ్డగోలుగా భద్రాచలం నియోజకవర్గం విభజించడమే కాక రామయ్య భూములను వివాదాల్లోకి నెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుంది. ఒకవైపు భద్రాచలానికి విభజన కష్టాలతో పాటు మరోవైపు పోలవరం ముంపు ముంచుకొస్తున్నప్పటికీ భద్రాచల రామాలయ పరిరక్షణ కోసం కేంద్రం నుండి ఒక అడుగు కూడా వేయకపోవడం గమనర్వం. కోట్ల రూపాయలు ఖర్చు చేసి అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి అట్టహాసంగా అయోధ్య రామయ్యకు ప్రాణ ప్రతిష్ట చేసే పాలకులకు భద్రాచల రామయ్య గోస వినాలని ఈ ప్రాంత ప్రజలతో పాటు దేశ నలుమూలలో ఉన్న రామయ్య భక్తులు ఆదివాసి ప్రేమికులు కోరుతున్నారు. కరకట్ట ఎత్తు పొడవు పెంచి భద్రాచల రామాలయాని పోలవరం ముప్పు నుండి తప్పించాలని అదేవిధంగా ఆంధ్రలో విలీనమైన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపి రామయ్య భూ వివాదాన్ని పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కేంద్రం అవేమీ పట్టనట్టుగా



భద్రాచలం పై వివక్షత చూపించటం చూస్తుంటే కేవలం రాజకీయాల కోసమే రాముని బిజెపి వాడు కుంటున్నారు అన్న విషయం స్పష్టం అవుతుంది. ఈ తరుణంలో అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం తో పాటు మరొక రెండు నెలల్లో లోక్ సభ ఎన్నికలు రానున్న నేపథ్యంలో భద్రాచలం సమస్యలపై పోరాడే పార్టీలకే మద్దతుగా నిలవాలని ఈ ప్రాంత ప్రజలు సిద్ధమవుతున్నారు.

**భద్రాచలం సమస్యను మేనిఫెస్టోలో చేర్చిన వారికే లోక్ సభ ఎన్నికలలో మద్దతు ఇవ్వాలి**
**జిఎస్ శంకర్రావు చైర్మన్ ప్రభ శంకర్ చారిటబుల్ ట్రస్ట్**

20 14 లో బిజెపి ప్రభుత్వం ఆర్డినెన్స్ పేరుతో భద్రాచలం నియోజకవర్గాన్ని ముక్కలుగా విభజించి భద్రాచలం పట్టణానికి తీవ్ర అన్యాయం చేసింది. బిజెపి పెద్దలకు అయోధ్య రాముడు పై ఉన్న భక్తి ప్రేమ భద్రాద్రి రామయ్య పై ఎందుకు లేదో అర్థం కావడం లేదు. ఆదివాసి ప్రాంతం కాబట్టే కేంద్ర పెద్దలు భద్రాచలాని ముంచేందుకు కుట్రలు పన్నుతున్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో భద్రాచల సమస్యలను పరిష్కారం కొరకు భద్రాచల విభజన సమస్యను మేనిఫెస్టోలో పెట్టే రాజకీయ పార్టీకే ఈ ప్రాంత ప్రజలు మద్దతుగా నిలవాలి. 22న అయోధ్య రామాలయాన్ని ప్రారంభించే ప్రభుత్వ పెద్దలకు తెలిసేలాగా భద్రాచల వాణి వినిపించాలి. రాజకీయాలకు అతీతంగా భద్రాచల సమస్య పరిష్కారం కోసం జెండాలను పక్కనపెట్టి భద్రాచల పరిరక్షనే ఎజెండా గా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలాగా ప్రజలు కదలి రావాలి అప్పుడే భద్రాచల నియోజవర్గ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. భద్రాచలం పరిరక్షణ కోసం పోరాడే వారికే ఈ ప్రాంత ప్రజలు మద్దతుగా నిలవాలి

## ఇంచార్జి ఎంఓ డిడిఓ పవర్స్ రద్దు.

**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డిడిఓ పవర్స్ ను రద్దు చేస్తూ డిఎంహెచ్ఓ ఆర్డర్స్ జారీ చేసారు. వేంసూరు మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత ఏడాది అక్టోబర్ లో వేంసూరు పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఇందుప్రియాంక డిడిఓ పవర్స్ ను పెనుబల్లి మండలం లంకాసాగర్ పీహెచ్ సి కి చెందిన మెడికల్ ఆఫీసర్ చింత కిరణ్ కుమార్ కు వేంసూరు పీహెచ్ సి ఇంచార్జి గా డీడీఓ పవర్స్ ను ఇవ్వగా వాటిని రద్దు చేసి మరల ఆ బాధ్యతను వేంసూరు మెడికల్ ఆఫీసర్ ఇంధుప్రియాంక కు పూర్తి స్థాయి డిడిఓ పవర్స్ ను కల్పిస్తూ ఖమ్మం డిఎం హెచ్ఓ శుక్రవారం ఆదేశాలు జారీ చేసారు.

## అయ్యో పాపం పసికందు .

- భాద తో కంటతడ పెట్టిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**మండల పరిధిలోని రేజర్ల గ్రామం లో గురువారం మందా స్వాతి మరణించగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినరు. మందా స్వాతి కి 4 రోజుల చిన్నారి బాబు ఉండటం చాలా బాధాకరం అయింది.ఆ 4 రోజుల బాబును ఎత్తు కొని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కంట తడబెట్టినరు .మందా స్వాతి కీ జరిగిన బాలింత ఆపరేషన్ వివరాలు ను వైద్యులను అడిగి తెలుసుకొని, కుటుంబానికి అండగా ఉంటాము అని తెలిపినరు .ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ ప్రభాకర్, జాతీయ బి సి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, సుబ్బారెడ్డి, దామోదర్ రెడ్డి, ప్రసాద్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**జనవరి,19 తల్లాడ, సీకే న్యూస్ ప్రతినిధి, విజయ్:**నేడు తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తల్లాడ, నారాయణపురం మరియు మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

# బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి





కొడారి వెంకటేష్ (సామాజిక కార్యకర్త)

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19 :** భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచిగా విశిష్ట సేవలందించిన బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ 1982 నుండి 1987 వరకు బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి గ్రామానికి సర్పంచిగా సేవలందించి,పాఠశాల నిర్మాణం,వాటర్ ట్యాంక్ నిర్మాణం,ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టిన గొప్ప సేవాతత్పరుడని ఆయన అన్నారు. తాగునీటి కోసం బోర్లు వేయించడమే కాకుండా, బస్వాపూర్ నుండి ముత్తిరెడ్డిగూడెం వరకు మట్టిరోడ్డు నిర్మాణం లాంటి అభివృద్ధి పనులు వెంకట నర్సింహారెడ్డి కాలంలోనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. బస్వాపూర్ గ్రామంలో పాఠశాల నిర్మాణం కోసం కొంత స్థలాన్ని దానం చేసిన వెంకట నర్సింహారెడ్డి సేవలు చిరకాలం నిలిచిపోతాయని ఆయన అన్నారు.గ్రామాన్ని ఎవరు అభివృద్ధి చేసినా, అభివృద్ధికి సహకరించినా వారి సేవలను భవిష్యత్తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి వర్థంతి కార్యక్రమంలో వికలాంగుల పరిరక్షణ కమిటీ జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్, అంగన్వాడీ కార్యకర్తలు అన్నంపట్ల రేణుక, షాహీనాబేగం,బాగ్యమ్మ,బాలమణి, గ్రామస్థులు మచ్చ ఎల్లేష్,ఉడుత బాలయ్య, ముదిగొండ వెంకటయ్య, ఉడుత వెంకటేష్,కళ్ళెం సుష్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బంధు సమన్వయ కర్త మండల అధ్యక్షుల రేసులో పొన్నం కృష్ణయ్య..?

- డాక్టర్ మట్టా దయానంద్ ప్రధాన అనుచరుడుగా గుర్తింపు..

**జనవరి 19, తల్లాడ సికె న్యూస్ ప్రతినిధి విజయ్:**
రైతుబంధు సమన్వయకర్త తల్లాడ మండల అధ్యక్షుల రేసులో మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత పొన్నం కృష్ణయ్య ముందున్నారు. ఆయన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ గెలుపులో కీలకంగా వ్యవహరించారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామం ఓట్ల పరంగా, జనాభాపరంగా పెద్దది కావడంతో ఈ పదవి ఆ గ్రామానికి దక్కే అవకాశం మెండుగా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఖమ్మంజిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానందుకు అనుచరుడుగా రేయింబవల్లు ఎమ్మెల్యే మట్టా రాగమయి గెలుపు కోసం పనిచేశారు. బలమైన కమ్మ సామాజిక వర్గం కావడంతో పాటు రైతుబిడ్డగా పొన్నం కృష్ణయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది.




అంతేకాకుండా గతంలో సిపిఎం పార్టీలో ఉన్న సమయంలో ఆయన అనేక పదవులను పనిచేసిన అనుభవం ఉంది. మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో కూడా ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తల్లాడ మండల రైతు బంధు అధ్యక్షులుగా ఆయనకే దక్కే అవకాశాలున్నట్లు మండలంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అదేవిధంగా మట్టా దయానందుకు ప్రధాన అనుచరుడుగా ఉండటంతో ఆ పదవి ఆయనను వరించే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని నేతలకు కబురు పంపడంతో పొన్నం కృష్ణయ్య ఆ పదవిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనప్పటికీ దయానంద్ కు అనుచరులుగా ఉన్న ప్రతిఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈ నామినేటెడ్ పదవులు ఆయన అనుచరులకే దక్కే అవకాశాలు మెండుగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

## జగనన్న సురక్ష రెండవ దశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుండాల ఎంపిటిసి.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,**
అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం గుండాల గ్రామ సచివాలయ పరిధిలో పినపల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో స్థానిక సర్పంచ్ గుండి సీతా లక్ష్మి ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, జగనన్న సురక్ష ప్రోగ్రాం కు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలోని పేదలందరికీ ఆరోగ్య భరోసా కల్పించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పట్టణాలకే పరిమితమైనటువంటి వైద్యాన్ని, మన ప్రభుత్వం వచ్చాక, 108, 104, ద్వారా వైద్యాన్ని అందించడమే కాకుండా, ఏఎన్ఎంలు మెడికల్ సిబ్బంది నేరుగా ఇంటికి వెళ్లి, వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కూడా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న రెండవ దశ హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, ఉప సర్పంచ్,తోట శశి కుమార్, కన్వీనర్, ఎర్రగోళ్ల నరసింహారావు, చింతూరు ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ ప్రత్యూష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ విష్ణు ప్రియ, డాక్టర్ సాయి, పి హెచ్ ఎన్, అరుంధతి, హెచ్.వీ సీత, సి హెచ్ ఓ, లక్ష్మి, ఏఎన్ఎమ్ జయ, సచివాలయ సెక్రటరీలు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ కేసరి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య......



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో గురువారం తెలంగాణ కేసరి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి మీడియా అని,నేటి సమాజంలో పత్రిక పాత్ర కీలకమైందని,ప్రజలను చైతన్యవంతం చేసి, సమస్యలను వెలికి తీసి, వాటిని పరిష్కారం చూపే దిశగా తెలంగాణ కేసరి ముందుకు సాగాలని ఆయన అన్నారు.ఈ సందర్బంగా తెలంగాణ కేసరి యాజమాన్యానికి, పత్రిక మిత్రులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,తుర్కపల్లి మండల మాజీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్,ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, భాస్కర్ నాయక్,ఆలేరు నియోజకవర్గం బీర్ల ఫౌండేషన్ ఇన్చార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్,తెలంగాణ కేసరి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి మచ్చ రమేష్,ఆత్మకూర్ యం మండల రిపోర్టర్ పెండెం పురుషోత్తం,మచ్చ ప్రభాకర్ హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వ సుజాతను సత్కరిస్తున్న రఘునాథపురం ఆర్యవైశ్యులు....

- ఆర్యవైశ్య మహిళలకు మనోధైర్యాన్ని ఇచ్చిన ఏకైక వ్యక్తి కల్వ సుజాత....



**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19 :**
ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్యులకు ముఖ్యంగా మహిళా ఆర్యవైశ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చిన ఏకైక వ్యక్తి రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాతనే అన్నారు.గురువారం రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో రఘునాథపురం మహిళా ఆర్యవైశ్యులు రాజపేట మండల ఆర్యవైశ్యులు విలేకరులకు వివరాలు చెప్పారు.ఇటీవల యాదగిరిగుట్టలో నియోజకవర్గస్థాయి ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందన సన్మాన కార్యక్రమానికి కల్వ సుజాత ముఖ్యఅతిథిగా విచ్చేసి అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారన్నారు.కల్వ సుజాత ఉపన్యాసం తమకెంతో స్ఫూర్తినిచ్చిందని ఆమెలాంటి నాయకురాలు ఆర్యవైశ్యులకు ఎంతో అవసరం అన్నారు. కల్వ సుజాత భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశించారు.కల్వ సుజాత లాంటి ఆర్యవైశ్య మహిళా నాయకురాలు ఇప్పటివరకు తాము చూడలేదన్నారు. జిల్లా రాష్ట్ర నాయకులమని చెప్పుకుంటున్నాం ఆర్యవైశ్యులు ఇబ్బందులు అవమానాలకు గురిచేయడమే తప్ప ఆర్యవైశ్యుల సంక్షేమం ప్రోత్సహం గురించి ఎప్పుడు పట్టించుకోలేదని ఉప్పల రమేష్ చెప్పారు.రాజపేట మండల పక్షాన ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్యుల పక్షాన కల్వ సుజాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల పై అవగాహన శిక్షణ కార్యక్రమం




**సికె న్యూస్ ప్రతినిధి జూలూరుపాడు:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు జిల్లా కాంగ్రెస్ నాయకులు,సొసైటీ చైర్మన్ శ్రీ లేళ్ల వెంకటరెడ్డి సహకారంతో పరీక్షల గురించి అవగాహన శిక్షణ కార్యక్రమం గత రెండు రోజులుగా మండల పరిధిలో ఉన్న 8 ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్వరలో జరగబోయే పరీక్షల గురించి వారిలో దాగి ఉన్న బయాలను పోగొట్టి పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలి ప్రిపేర్ అయిన వాటిని ఎగ్జామ్స్ లో ఎలా రాయాలి అనే వాటిపై అవగాహన శిక్షణను జూలూరుపాడు మండలం సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి సహకారంతో ఈరోజు పాపకొల్లు గ్రామంలో మాస్టర్ ట్రైనర్స్ యాటా సురేంద్ర ,తాటిపల్లి సుధీర్ విద్యార్థులకి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. వారితో పాటు సోషల్ వర్కర్స్ నవీన్ రాథోడ్ మరియు అరిగేల నరసింహారావు పాల్గొన్నారు మండలంలో ఉన్న 10వ తరగతివి ద్యార్థుల పట్ల ప్రత్యేకమైన దృష్టి పెట్టి గత 3 సంవత్సరాలుగా మోటివేషనల్ ట్రైనింగ్ ఇప్పిస్తున్న సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు, నాయకులు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నారు.

## భద్రాచలంలో హుండాయ్ క్రేట కారు ఘనంగా విడుదల.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,**హుండాయ్ మోటార్స్ ఇండియా తాజాగా క్రేట కారు భద్రాచలం లో శుక్రవారం విడుదల చేశారు.

భద్రాచలంలో భారత్ హుండాయ్ షోరూం ట్రాన్స్ పోర్ట్ అధికారి తోట తిరుపతి మరియు ఎస్.బి.ఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఆర్ హెచ్ వి కృష్ణారావు, మరియు కొండిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 2024 మోడల్ హుండాయ్ క్రేట కారును విడుదల చేశారు.

క్రేట కార్ ఎక్స్ షోరూం రు" 10.99 లక్షలు మొదులుకొని రు" 19.99 లక్షలు వరకు ఉంటుందని హుండాయ్ కార్ షోరూమ్ మేనేజర్ నాగేంద్రబాబు తెలిపారు.

ట్రాన్స్ పోర్ట్ అధికారి తోట తిరుపతి మరియు ఎస్.బి.ఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఆర్ హెచ్ వి కృష్ణారావు, మరియు కొండిశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎందరో కస్టమర్ల మన్నలను పొందిన క్రేట కార్ సరికొత్తగా టెక్నాలజీని పొందిపరుస్తూ కస్టమర్లను అభిరుచులు తగ్గట్టుగా ఈ నూతన క్రేట కార్ తీసుకురావడం ఆనందంగా ఉంది కారు కొన్న కస్టమర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుండాయ్ కార్ షోరూమ్ మేనేజర్ నాగేంద్రబాబు, షోరూం సిబ్బంది మరియు ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## ఆటల పోటీల్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆటల పోటీల్ని శుక్రవారం ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టు భవన సముదాయం ప్రాంగణంలో న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలు కి ఆటల పోటీల్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ , మొదటి అదనపు జిల్లా జడ్జి శ్యాం శ్రీ, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు , ఫస్ట్ ఎడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షులు దుండ్రా రమేష్ , ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, సాంస్కృతిక మరియు ఆటల కార్యదర్శి పిట్టల రామారావు, గ్రంథాలయ కార్యదర్శి యాస యుగేందర్, మహిళా ప్రతినిధి మనోరమ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అన్నపూర్ణ ,సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, న్యాయవాదుల గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలు మొదటిగా లెమన్ అండ్ స్పూన్ ఆటని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జండా ఊపి ప్రారంభించారు. తర్వాత మహిళలకి మ్యూజికల్ చైర్ ఆటని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. సుచరిత ఆటని ఆడి ప్రారంభించారు. తర్వాత క్యారమ్స్ డబుల్స్ ఆటని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, బారసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ప్రధాన కార్యదర్శి రావిలాలా రామారావు ప్రారంభించారు.

# గిరిజన హాస్టల్ ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు 18 నెలల వేతన బకాయిలు చెల్లించండి.

- గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు సీఐటీయూ ధర్నా.
- గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కి వినతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,** గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు రావలసిన 18 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీ వేజ్ మరియు ఔట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . డైలివేజ్ కార్మికులకు ఏడు నెలలు ఔట్ సోర్సింగ్ కార్మికులకు 18 నెలలు జీతాలు చెల్లించకుండా తీవ్రమైన ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. 2023 అక్టోబర్ 26వ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్ లోఉన్న ఔ ట్ సో ర్సింగ్ కార్మికుల వేతనాలు చెక్కును వెంటనే క్లియరెన్స్ చేయాలని, చెక్కును పాస్ చేసి వేతనాలు విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. హాస్టల్ కార్మికుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన కార్మికుల ఆకలి బాధను ఈ ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు .ఔ ట్ సో ర్సింగ్ కార్మికులకు క్యాటరింగ్ విధానాన్ని రద్దుచేసి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తయిన హాస్టల్ వర్కర్లందరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కార్మికుల స్థానంలో డైలీ వేజ్ వర్కర్ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వేతనాలకు సరిపడినంత బడ్జెట్ కేటాయించాలని ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించాలని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్ లో కార్మికులందరూ వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేసి గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వారం రోజుల్లో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని లేనియెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ధర్నాకు గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ మరియు ఔ ట్ సో ర్సింగ్ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కే బ్రహ్మాచారి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ వివిధ జిల్లాల నాయకులు లక్ష్మణ్ నాయక్, హీరాలాల్, కౌసల్య , పాయం ముత్తయ్య , తిరుపతమ్మ, నాగమణి ముసలయ్య ,రాజేష్ , పాపారావు,జోడేలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీ కే న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన బట్టా విజయ్ గాంధీ.

**సీ కే న్యూస్ ఎప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుంది - బట్టా విజయ్ గాంధీ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,** ప్రముఖ దినపత్రిక సీ కే న్యూస్ కు సంబంధించిన వార్షిక క్యాలెండర్ లను శుక్రవారం పత్రికా ప్రతినిధుల నేతృత్వంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన్ని మాటలుడుతూ ప్రజల పక్షాన నిలిచే గొంతుక సీ కే న్యూస్ పత్రికని, నిజాలు నిర్భయంగా రాస్తూ సమస్యలను వెలికితీస్తూ ప్రజల కోసం పనిచేసే పత్రిక సీ కే న్యూస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సాయి కౌశిక్ మరియు పాయం వేంకటేశ్వర్లు ఉప్పుసాక సర్పంచ్ , ముర్రం రాంబాబు, విలేకరులు జీవన్, సుధీర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి.




- సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారుల తో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి, పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి, అక్రమరవాణా, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్,ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి,మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జి, పి, డి పి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై సమీక్ష. చేగుంట లో



**సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 19** చేగుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ఈవో నాగభూషణం ఆధ్వర్యంలో వికసిత్ భారత్, కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా వివిధ స్థాయి అధికారులతో 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15 ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేయుటకు, గ్రామం లోని లోని వివిధ స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెడుతున్న గత ఆర్థిక సంవత్సరం చేసిన ఖర్చులను మరియు వచ్చే ఆర్థిక సంవత్సరం ఖర్చు ఎలా పెడతారో అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ స్థాయి అధికారులు శ్రీనివాస్, మాచర్ల, చల్లా లక్ష్మణ్, రేణుక, పద్మ, సుగుణ, స్వర్ణ లత, శ్రీవాణి, జ్యోతి శేఖవ్వ, విజయ తదితరులు పాల్గొన్నారు

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ పాత పద్ధతిలో కొనసాగించడం హర్షనీయం....

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు.

సుంకిశాల గ్రామం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జనవరి 19.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈ తాప రాములు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆయాంలో ఎమ్మార్వో లే పెత్తనం చేసేవారు అని కానీ రైతులు ఎవరు నేరుగా ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లలేక పోయారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పాత పద్ధతిని కొనసాగించడం చాలా సంతోషకరం అన్నారు. వీఆర్వోల ద్వారా నేరుగా రైతులు ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్ళవచ్చునని, వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అన్నారు.పట్టా భూములు పోరంబోకు భూములు సీలింగ్ భూముల మీద వీఆర్వోలకి అవగాహన ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాత పద్ధతిని తీసుకురావడం వల్ల రైతులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి...





జిల్లా కలెక్టర్ హనుమంత కే.జెండగే

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19

భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత కే.జెండగే ఆదేశించారు. శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో వచ్చే జనవరి 26 న గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే ఏర్పాట్లను ఆయన జిల్లా అధికారులతో సమీక్షిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో అమలు జరుగుచున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగ పాఠం తయారు చేయాలని,వేదిక,పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను, జాతీయతా భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉద్యోగుల ప్రశంసా పత్రాల బహుకరణ సంబంధించి నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను పంపాలని సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ వెంకట రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, జగన్నాధ రావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి....



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి సంపత్) జనవరి 19 :కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జాల గ్రామ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం రాజపేట మండలం జాల గ్రామంలో సంకల్పు వికాస్ భారత్ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ దినాకర్ బాబు, ఏపీజీవీబీ మేనేజర్,మహాలక్ష్మి మెడికల్ హెల్త్ క్యాంప్, వివిధ భాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధముల నరసింహులు వార్డు సభ్యులు గ్రామంలోని పెద్దలు యువకులు రైతులు 150 మంది పాల్గొన్నారు

# విద్యుత్తు షాక్ కు గురై బాలింతకు తీవ్ర గాయాలు....



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19 :రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ గురైన బాలింత పుట్టనిర్మల తీవ్ర గాయాల పాలయింది.వివరాల్లోకి వెళితే రఘునాథపురం గ్రామానికి చెందిన దేవనపల్లి సిద్దులు చంద్రకళ దంపతుల కుమార్తె అయిన పుట్టనిర్మల తన భర్త గోపితో కలిసి హైదరాబాదులో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.నిర్మల గోపి దంపతులకు ఇద్దరు అమ్మాయిలు జన్మించగా మూడవ కాన్పు కోసం తన తల్లి గారి ఇంటికి రఘునాథపురంకు నిర్మల వచ్చింది. మూడో కాన్పు లో కూడా ఆడపిల్లకు జన్మనిచ్చిన నిర్మల విశ్రాంతి కోసం రఘునాథపురం గ్రామంలోనే తల్లి గారి ఇంటి వద్ద ఉంది. శుక్రవారం ఉదయం నిర్మల రెండో కూతురు ఇంటి దాబా పైకి ఎక్కగా దాబా పైనుండి కింద పడిపోతుందనే ఆందోళనతో నిర్మల ఆమె తల్లి చంద్రకళలు దాబా పైకి వెళ్లి కిందకు దింపే ప్రయత్నంలో పైన ఉన్న 11 కెవి విద్యుత్తు లైను వైరు సమీపంలో వెళ్లగా వారిద్దరూ విద్యుత్ షాక్ కు గురయ్యారు. దీంతో నిర్మల ముఖం ఆమె తల్లి చంద్రకళకు స్వల్పంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెంటనే వారిని భువనగిరి ఆసుపత్రికి తరలించగా నిర్మల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని విద్యుత్తు ఏఈ చంద్రశేఖర్ సిబ్బంది పరిశీలించారు. ఎస్సై సుధాకర్ రెడ్డి పోలీసు బృందంతో వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. నెల రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు 11 కేవీ లైన్ ను గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పరిశీలించారు. గృహాల నిర్మాణాలు పెరిగిపోవడంతో అట్టి 11 కేవీ లైను ప్రమాదకరంగా ఉందని గ్రామస్తులు అక్కడి ఏరియా ప్రజలు సహకరిస్తే వెంటనే లెవెన్ కె.వి లైన్ ను మార్చనున్నట్లు హామీ ఇచ్చారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన తహాశీల్దార్ రవికుమార్





జనవరి 19, తల్లాడ సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:నూతన సంవత్సర క్యాలెండర్ ను తల్లాడ తహాశీల్దార్ వి. రవికుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. తల్లాడ రిపోర్టర్ గొడ్ల బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు ఎండి బహుదూర్, ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దేవబత్తిని సీతారాములు, తల్లాడ మండలం సీకే న్యూస్ రిపోర్టర్ విజయ్, గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శించుకున్న టిపిసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత..



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19 :యాదగిరిగుట్ట మండలం కాచారం ( కైలాస పురం) లోని శ్రీ వాసవి రేణుకా, బసవ లింగేశ్వర దేవాలయాలను శుక్రవారం రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి, ఆర్యవైశ్య నాయకురాలు, టి పిసీసీ అధికార ప్రతినిధి కల్వ సుజాత సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్వ సుజాత మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిత్య పూజలు నిర్వహిస్తన్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆర్యవైశ్యుడిగా ఉండడం చాలా ఆనందదాయకమని సాధారణంగా వైశ్యులకు భక్తి సేవా భావాలు చాలా ఎక్కువగా ఉంటాయని కానీ పూజా కైంకర్యాలు నిర్వహించేవారు అతి కొద్ది మాత్రమే ఉంటారని వారిలో అంజయ్య స్వామి ఒకరుగా ఉండడం వైశ్య జాతి గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. రహదారి కూడా సరిగా లేని కారడవిలో ఉన్న దేవాలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారికి తమ తమ కోరికలు చెప్పుకొని వెళ్లడం అమ్మవారి శక్తికి నిదర్శనం అన్నారు.కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించిన పిదప తమ తమ కోరికలు నెరవేరుతాయని ప్రస్తుత ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కూడా గతంలో అమ్మవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకున్నారని తెలిసి దేవాలయాన్ని సందర్శించానని అమ్మవారి కృపా కటాక్షాల వల్ల తన కోరిక కూడా నెరవేరుతుందని కోరిక నెరవేరిన వెంటనే మళ్ళీ దేవాలయాన్ని సందర్శించి శ్రీ రేణుక ఎల్లమ్మ వాసవి అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ లను, మెసేజ్ లను క్లిక్ చేసి మోసపోవద్దు.

- సిసి కెమెరాలకు మించిన ఆప్తులు లేరు, సెక్యూరిటీ అల్లారం లాక్ లే ఉత్తమం.
- డయల్ 100 సేవలు మీ కోసమే, అందుబాటులో సిబ్బంది.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో మోసపోవద్దని.

పై అధికారులు ఆదేశానుసారం అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ, రోజు రోజుకు సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని . కొత్త రకాల ఆలోచనలతో ప్రజలను బురిడీ కొట్టిస్తూ కోట్లు దండుకున్న కేసులు మనం చాలానే చూస్తున్నాము. ఈజీ మనికి, చెడు వ్యసనాలకు బానిసై, ఉన్నత చదువులు చదివిన వ్యక్తులే ఇంతటి దుస్సాహసాలకు పాల్పడుతున్నారన్న వార్తలు తరచూ వస్తూనే ఉన్నాయి. పెట్టుబడులను పెట్టండి వాటిని డబల్ చేసుకోండి, లింక్ మీద క్లిక్ చేసి నగదు పొందండి అనే ప్రచారం సోషల్ మీడియా వేదికగా, మార్కెట్లో బారి ప్రచారం సాగుతుంది. ఈ ఊబిలో పడే వ్యక్తుల్లో ఎక్కువ శాతం చదువుకున్న వారే ఉండటం అర్చర్యం. కొత్త తరహా మోసాలకు పోలీస్ శాఖ కట్టడి చేస్తున్నప్పటికి, అంతే వేగంతో జరగాల్సిన ఆర్థిక నష్టం ప్రజలకు జరిగిపోతూనే ఉంది. సైబర్ నేరాలు, దొంగతనాల కట్టడికి చేస్తున్నప్పటికీ ఏదో ఒకచోట మోసం



జరుగుతూనే ఉంది . మోసాల బారినపడి నష్టపోయిన వారు చాలా వరకు మార్కెట్ లో విలువలకు బయపడి కూడా పిర్యాదు చెయ్యలేని పరిస్థితి అక్కడక్కడా కనపడుతుందని . మహిళలతో యువకులకు బురిడీ కొట్టిస్తూ, ఉద్యోగాలు ఇప్పిస్తామని, తక్కువ వడ్డీకి, లోన్స్ ఇస్తామని జరుగుతున్న మోసాలకు తెలంగాణ పోలీసులు చెక్ పెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారని . మాట్లాడినారు. ఇంటి దగ్గర, పరిసర ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటువలన జరగబోయే నేరాలను చూపే నేత్రాలని అన్నారు.

డయల్ 100 సేవలు ప్రజల కోసమేనని, సిబ్బంది మీ కోసమే విధులు నిర్వహిస్తున్నామన్నారు . ప్రస్తుతం ప్రభుత్వం అమలు చెయ్యబోయే పథకాల కోసం తీసుకున్న ఆరు గ్యారంటీల దరఖాస్తుల నేపంతో, సైబర్ నేరగాళ్లు ప్రజలను బురిడీ కొట్టించి బ్యాంక్ లో ఉండే నగదును కాళీ చెయ్యనున్నారని, వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరినారు.

# శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవంలో పాల్గొన్న "గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి"-మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:సింగోటం శ్రీ శ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కొల్లాపూర్ జట్పిటీసి భాగ్యమ్మ తో పాటు కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం ఆమె అక్కడికి వచ్చిన కొంతమంది మహిళలతో జాతర గురించి మాట్లాడుతూ జనవరి మాసం లో మొదటగా వచ్చే జాతరలో భాగంగా కొల్లాపూర్ నియోజక వర్గం లోని సింగోటం లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఇది ఎనిమిదవ ఏట అప్పటి నుండి ఇప్పటికీ ప్రతి సంవత్సరం జరుపుకునే జాతర, ఇక్కడికి కొల్లాపూర్ నియోజక వర్గంతో పాటు ఆంధ్ర నుంచి కూడా అధిక సంఖ్యలో ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి భక్తులు పాల్గొంటారు అనీ భక్తులతో చర్చించడం జరిగింది అలాగే ఇక్కడి ప్రత్యేకత లక్ష్మీనరసింహస్వామి వారు లింగాకారంలో ఉండటం జరిగింది ప్రపంచంలో ఇలాంటి రూపం ఎక్కడ లేదు అంటూ వారికి చెప్పడం జరిగింది అనంతరం ఆమె ప్రత్యేక పూజలతో స్వామివారినీ దర్శించుకొని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో చల్లగా ఉండాలని స్వామివారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో ఈ రథోత్సవంలో పాల్గొనారు

# ఆలయాల్లో ప్రారంభమైన శుద్ధి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు.



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19:రాజపేట మండల కేంద్రంలో ఆలయాల్లో శుద్ధి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నుండి మొదలయ్యాయి.ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాజపేటలోని అన్ని ఆలయాల్లో విశేష కార్యక్రమాలు జరగనున్నాయి. అందులో భాగంగా శుక్రవారం గ్రామాలంకరణ ఆలయాల శుద్ధి ప్రారంభించారు. దేవతామూర్తుల అభిషేకాలను చేపట్టారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠంలో ఆలయ అర్చకులు రామేశ్వర్ దాస్ మూలమూర్తులకు అభిషేకాలు నిర్వహించారు.సోమవారం వరకు అన్ని ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

# పాత జాతీయ రహదారి గురించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 19:( సి కె న్యూస్ ) షాద్ నగర్ పట్టణంలోని చౌరస్తా నుండి సోలిపూర్ బైపాస్ రోడ్డు వరకు పాత జాతీయ రహదారి విస్తరణ పనుల గురించి ఉన్నతాధికారులతో చర్చిస్తున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గత కొంతకాలంగా పట్టణంలో పాత జాతీయ రహదారి వల్ల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని వెంటనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఉన్నతాధికారులైన ఈ ఈ, మరియు డి ఈ, ఈ ఎన్ సి రవీందర్ రావు తో చర్చించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగింది

# విజయవంతంగా 108 రోజులు అయ్యప్పదీక్ష పూర్తిఅయినా సందర్బంగా

**సురేష్ గురు స్వామిని పూల శాలువాతో సన్మానించిన కాలనీవాసులు**



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం (సి కే న్యూస్ )షాద్ నగర్ మున్సిపాలిటీ రెండో వార్డు ఆఫీసర్స్ కాలనీలో సురేష్ గురుస్వామి ఈసారి ప్రత్యేకంగా నిష్ట నియమాలతో 108 రోజులు అయ్యప్ప దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా వారి పాదాలకు నమస్కరించి పూల శాలువాలతో కాలనీవాసులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగంపల్లి రమేష్ గౌడ్ గురు స్వామి, తిరుపతి గౌడ్ గురు స్వామి, భగవాన్ దాసు, పురుషోత్తం రెడ్డి,పోలేపల్లి ప్రభాకర్ గౌడ్,సాయి మరియు రాము తదితరులు పాల్గొనడం జరిగింది

# యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలి....






● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19 :**ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, 18- 19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.శుక్రవారం నాడు అయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో (స్పెషల్ సమ్మరీ రివిజన్) ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై సమీక్షిస్తూ... ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా, ముఖ్యంగా 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నిర్ణీత 6 ,7, 8 దరఖాస్తు ఫారాలతో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉండాలని, ఓటరు ముసాయిదా జాబితాలో ఏవైనా మార్పులు,చేర్పులు,సవరణలు, తొలగింపులు చేపట్టాల్సి ఉన్నట్లయితే, వాటిని సరిచేసుకునేలా చూడాలన్నారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా గుర్తించిన అంశాలను పరిగణలోకి తీసుకొని డూప్లికేట్ ఓటర్లు,మృతి చెందిన ఓటర్లను, సిమిలర్ ఫోటో ఎంట్రీ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీ ఓటర్లకు సంబంధించి ఓటరు జాబితా నుండి అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియను పూర్తి చేయాలని,తుది ఓటరు జాబితాలో ఏ ఒక్క డూప్లికేట్ పేరు ఉండకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని సూచించారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25 తేదీన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి ఓటరు నమోదు దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కర రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసిల్దార్ వెంకటరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.




## మృతి చెందిన కుటుంబాలను పరమర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19 :**ఆలేరులో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ నాలుగో వార్డ్ గంధమల్ల కిష్టయ్యగౌడ్ మరియు 12వ వార్డు ఆలేటి అరుణ కుటుంబాలను శుక్రవారం నాడు పరామర్శించారు.ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకటరామిరెడ్డి గౌడ సంఘం అధ్యక్షులు గనగాని శంకర్ గౌడ్ కౌన్సిలర్ బేతి రాములు జూకంటి చిన్న ఉప్పలయ్య జూకంటి పెద్ద ఉప్పలయ్య వార్డు అధ్యక్షులు సీస సత్తయ్య గౌడ్ ఆలేటి బాలకిషన్ కూతాటి అంజన్ కుమార్ ఎండి ఫయాజ్ ఆలేటి అనిల్ ఆలేటి అజయ్ చిమ్మి శివమల్లు ఆలేటి అరుణ గనగాని నరసింహులు మొరిగాటి బాలరాజు మొరిగాడి రాము గౌడ్, పులిపలుపుల శంకరయ్య గౌడ్ మొరిగాడి వెంకటేష్ దూడల చంద్రమౌళి గౌడ్ గనగాని మల్లేష్ గౌడ్ సీస ప్రభాకర్ గనగాని కిష్టయ్య గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజ్ మరియు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 33/11.kv విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం





**సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 19** చేగుంట మండల్ గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతన 33/11%ని జ% విద్యుత్ ఉపకేంద్రం మంజూరు కావడం జరిగింది ఈ ఉపకేంద్రం మంజూరు తో గొల్లపల్లి మరియు చుట్టూ ఉన్న గ్రామ రైతులు సంతోష పడ్డారు మా గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీరుతాయని ఇట్టి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కాంట్రాక్టర్ నీ కొరగా పనులు మొదలు పేట్టిన కాంట్రాక్టర్ కంట్రోల్ రూం మరియు చుట్టూ యాడ్ కట్టి స్తంబాల కోసం గుంతలు తీసి సిద్ధంగా ఉంచినారు కాని అధికారులు ఇట్టి ఉప కేంద్రానికి మేటీరిల్ మంజూరు చేయడం లో అలసత్వం వహిస్తూ న్నారు అని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ దొంతి రెడ్డి ఎల్లారెడ్డి ఆవేదన వ్యక్త పరిచారు యాసంగి పంటలకైనా అంతరాయం లేకుండా కరెంట్ వస్తదనుకున్న రైతులకు పంటలు ఎండి పొయి కంట నీరు తప్పదని రైతులు నీరాశకు గురైతున్నారు ఇప్పటికైనా అధికారులు మేటీరియల్ ఇప్పించి ఉప కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు

## యాదగిరిగుట్టలో పెరిక కుల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ....



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 19:**యాదగిరిగుట్టలోని గౌడ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి విశేష స్పందన లభించింది.పురగిరి క్షత్రియ పెరిక కుల సంఘం యాదాద్రి జిల్లా కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పెద్దలు రాష్ట్ర పెరిక నాయకులు దాసరి మల్లేశం ఆధ్వర్యంలో జరిగింది.పెరిక కులస్తులు అయిన యాదాద్రి టౌన్, ట్రాఫిక్ సిఐ లు లింగం,రమేష్ చేతుల మీదుగా అవిష్కరించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పెరిక కుల అధ్యక్షులు మడిశెట్టి సత్యనారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నర్సింహులు ఈ సభకు అధ్యక్షత వహించారు. యాదాద్రి లో మన కుల ఆత్మ భవన ఏర్పాటులో ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి సత్యనారాయణ , వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు అబ్బయ్య, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి నర్సింహులు,జిల్లా నుండి రాష్ట్ర స్థాయిలో ఉన్న నాయకులు,స్టేట్ యూత్ నాయకులు,జిల్లా కమిటీ,గ్రామశాఖ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కులనికి సేవా చేయాలనే సంకల్పం ఉన్న ఉత్సహావంతులు తదితరులు పాల్గొన్నారు...

## చౌటుప్పల్ మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 19:**చౌటుప్పల్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల , కళాశాల చౌటుప్పల్ లో 2024-25 విద్యా సంవత్సరం 5 వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ, హెచ్ ఈ సి గ్రూపులలో ప్రవేశం కొరకు అడ్మిషన్ ప్రక్రియ ను ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు చౌటుప్పల్ గురుకుల మైనార్టీ ప్రిన్సిపల్ బాలకృష్ణ తెలిపారు. ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ చేసుకోవాలని సూచించారు . ఫిబ్రవరి 06 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.అలాగే మైనారిటీ విద్యార్థులకు ఏ విధమైన ప్రవేశ పరీక్ష లేకుండా అడ్మిషన్ ఇవ్వబడునని తెలిపారు.

- 5 వ తరగతి లో మైనారిటీయేతర వర్గాలు అయిన బీసీ లకు10, ఎస్సీ లకు 5, ఎస్టీ లకు 3, ఓసి లకు 2 సీట్లు కలవని వీటిని లాటరీ విధానం ద్వారా సీట్లు కేటాయింపు జరుగుతుందని అన్నారు.
- 6,7,8 వ తరగతులలో మిగిలిన సీట్లలో కూడా మైనారిటీ అడ్మిషన్లు స్వీకరించబడునని అప్లికేషన్ కు ఫిబ్రవరి 06 వరకు ఉందని

మైనారిటీ విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. వివరాలకు 7995057989 కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునని చౌటుప్పల్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ శుక్రవారం తెలిపారు.

## మున్సిపాలిటీ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తా

**చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 19:**చౌటుప్పల్ మున్సిపాలిటీ లో అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తానని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లి 15వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణానికిమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు.పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి చెప్పడం జరిగినది.అనంతరం వార్డులో మొత్తం తిరిగారు. ఇంకా నిర్మించాల్సినటువంటి పనులు ఏమైనా ఉంటే నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు, అంతటి బాలరాజు,నాయకులు రావుల స్వామి,ఊదరి సురేష్, బొజ్జ బుచ్చయ్య, అంతటి విష్ణు, గ్యార కృష్ణ, ఊదరి మహేష్, ఇప్ప రాములు, ఊదరి చంద్రయ్య, శరత్,యాదయ్య, శామకూరి యాదయ్య, బత్తుల లింగస్వామి, ఇప్ప వెంకటేశం,గడ్డం నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం పనిచేసా అవకాశం ఇవ్వండి.

తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 19,**సామాన్య కార్యకర్తలకు, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇదే క్రమంలో గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం తన తాత, తండ్రి తర్వాత తాను పనిచేస్తున్నామని వాటిని పరిగణలోకి తీసుకుని తనకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షిని కలిసి తన బయోడేటా అందించారు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు. విద్యావేత్తగా, రాజకీయ నాయకుడిగా నియోజకవర్గంలో పేరున్న తాను 2018 కొత్తగూడెం నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ అవకాశం వచినప్పటికి రాజకీయ సమీకరణల వల్ల టికెట్ దక్కలేదని అయినప్పటికీ కాంగ్రెస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే టీఆర్ఎస్ కండువా కప్పుకున్న తర్వాత పార్టీ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడి పెద్దన్న పాత్ర పోషించానన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడంతో పాటు కరోనా కాలంలో తన ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని ఆమెకు వివరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీతో పాటుగా, పలు ప్రయివేట్ సంస్థలు నిర్వహించిన సర్వేలలో కూడ బీసీ అభ్యర్థిగా తనకు ప్రాధ్యానం ఉన్నట్టు తెలిసిందన్నారు. కానీ జాతీయ స్థాయి పొత్తుల్లో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐ కు కేటాయించి తమకు త్వరలో సముచిత గౌరవం ఇస్తామని అధిష్టానం తెలిపిందని, పార్టీ మాటకు విలువ ఇచ్చి పొత్తు ధర్మం పాటించి కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించామని ఆయనకు వచ్చిన మెజారిటీ యే దానికి నిదర్శనమన్నారు. సీతారాములు పార్టీ కోసం కష్టపడ్డ తీరును అభినందించిన తెలంగాణ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షి రాబోయే రోజుల్లో ఖచ్చితంగా మంచి స్థానం కల్పిస్తామన్నారు.

## బీజీపీ నేత సతీష్ మాదిగ రాజీనామాకు ఆమెనే కారణమా?

● దేవని కుమార్ మాదిగ తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు





**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన సామాజిక ఉద్యమ నేత దేవని సతీష్ మాదిగ ఓటమికి మరియు అతడు రాజీనామా చేయడానికి ముఖ్య కారణం నాగర్ కర్నూల్ బిజెపి నాయకురాలు బంగారు శృతి అంటూ నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ మాదిగ దండోరా అధ్యక్షుడు మరియు ఆయన సోదరుడు దేవుని కుమారు మాదిగ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ సతీష్ మాదిగ ఎన్నికలలో ఓడిపోవడానికి కారణం బంగారు శృతి అంటూ ఆయన మాట్లాడడం జరిగింది అలాగే సతీష్ కుమార్ మాదిగ చేసిన ఉద్యమాలను గుర్తు చేస్తూ మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గం నుంచి బిజెపి పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే, ముఖ్యంగా సతీష్ మాదిగ మీద కక్షగట్టి బిజెపి రాష్ట్ర నాయకత్వం అదే రకంగా బంగారు శృతి సతీష్ మాదిగ ని ఓటమి చెందేలా కృషి చేశారని ఆయనకు రావలసిన పార్టీ ఫండు కూడా ఇవ్వకుండా తక్కువగా ఇచ్చి ఆయనకు మోసం చేశారని, ఎక్కువ ఫండు ఇస్తే కచ్చితంగా ఇతడికి 30 నుంచి 40 వేల ఓట్లు కచ్చితంగా వస్తాయి అని, ఇతను కచ్చితంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సీటు అడుగుతాడని కక్ష గట్టి ఆయనపై లేనిపోని ఆరోపణలు చేసి బండారు శృతి పార్టీ నుండి సస్పెండ్ చేయించడం జరిగింది అంటూ ఇది మంచి పద్ధతి కాదని ఆమెను విమర్శిస్తూ మాట్లాడడం జరిగింది సతీష్ మాదిగ అచ్చంపేట నియోజకవర్గానికి అక్కడ ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థికంగా ఎంత అదుకున్నాడో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు తెలుసునని, ఈ విషయం జీర్ణించుకోలేని బిజెపి రాష్ట్ర నాయకత్వం, బంగారు శృతి చేసిన మోసాన్ని ఎంతవరకు మంచిదని ఆయన జిల్లా పరిధిలో ఉన్న లీడర్లను ఈ సందర్భంగా ప్రశ్నించడం జరిగింది

## జిల్లా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షుడు మల్లారెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు(ఎం) : యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పాశం భాస్కర్ గారిని మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య గౌడ్, మండల ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడు నర్రాముల రామలింగయ్య,యువ మోర్ఛ జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, యువ మోర్చ మండల అధ్యక్ష,కార్యదర్శులు పిక్క పరుషరాములు, కందుల సంతోష్,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్ తదితులున్నారు.

# శివాజీ విగ్రహా ప్రతిష్ఠాపనకు విరాళాల సేకరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు( ఎం): ఆత్మకూరు మండల కేంద్రంలో శివాజీ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న శివాజీ విగ్రహా ప్రతిష్టాపనకు ఈ మంచి కార్యక్రమానికి మేము కోరగానే విరాళాలు ఇవ్వడానికి దాతలు ముందుకు వస్తున్నందుకు సంతోషంగా ఉంది అని యూత్ అధ్యక్షులు కోరే మల్లేశం గారు అన్నారు...

- ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు - 25,116/- రూ.,
- ఉపసర్పంచ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మెన్ దొంతరబోయిన నవ్య - భాస్కర్ గారు - 25,116/-రూ.,
- మురారిషెట్టి సందీప్ గారు %వా/రా% క్రీ,శె, శేఖర్ (కిరణం జనరల్ స్టోర్స్ )- 15,116/- రూ.,
- ఫేమస్ చికెన్ సెంటర్ జానీమియ గారు - 15,116/- రూ.,
- తిమ్మాపురం సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డి గారు - 11,116/-రూ.,
- మాజీ సర్పంచ్,మాజీ జెడ్పీటీసీ ప్రతికంటం హేమలత - పుర్ణచందర్ రాజు గారు -11,116/-
- బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి గారు - 11,116/-
- మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ గారు - 11,116/- రూ.,
- 2వ వార్డ్ మెంబర్, %బాఎవీ% స్కూల్ ప్రిన్సిపల్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల పద్మ - నర్సయ్య గౌడ్ గారు -11,116/- రూ.,
- శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ పైళ్ళ దామోదర్ రెడ్డి గారు -11,116/-రూ.,
- బొబ్బలి అంజిరెడ్డి గారు (ఎలక్ట్రికల్ షాప్) - 11,116/-రూ.,
- మామిడి ఇంద్రారెడ్డి గారు (మొదుగుంట) - 11,116/- రూ.,
- మురారిషెట్టి శ్రావణ్ గారు %వా/రా% క్రీ,శె,శేఖర్ (కిరణం జనరల్ స్టోర్స్)- 5,116/- రూ.,
- శ్రీ లక్ష్మి మొబైల్స్ గార్లు (మల్ల కృష్ణ, రాము )
- 5,116/-రూ.,, విరాళంగా రాయడం జరిగింది
- ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దిగోజు శ్రీనివాసాచారి,యాస గోవర్ధన్ రెడ్డి, తొండల అనిల్,కోరే మహేష్, పంజాల రాజు, నాతి వినయ్, కదిరే శివ,ఎలగందుల సాయి, లోడి మణికంఠ,ప్రదీప్, ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు...

# జనవరి 23న జాబ్ మేళా.

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 18,** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 23 వ తారీఖు నాడు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఇక్షనా హెూమ్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏఎన్ఎం / జి ఎన్ ఎం/ బి ఎస్ సీ/ నర్సింగ్ ఉద్యోగాలకు, ఓ పి డి ఎస్ ఎస్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీలో, సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే గిరిజన నిరుద్యోగ యువతకు వివిధ శిక్షణ సంస్థల ద్వారా వెబ్ మొబైల్ అప్లికేషన్స్ ,బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, సీసీటీవీ టెక్నీషియన్, మరియు టూవీలర్ మెకానిక్ శిక్షణలను నెల రోజుల నుండి రెండు నెలల ఉచిత భోజన వసతితో పాటు శిక్షణ ఇప్పించి, ఉద్యోగ/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ జాబ్ మేళాలో ఓ పి డి సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీ నందు సెక్యూరిటీ గార్డులు 15 పోస్టులు కలవని, అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలి అని ,ఎత్తు 5.6 ఉండి పదవ తరగతి మరియు ఆ పైన ఏదైనా కోర్సు చదివి ఉండాలని, నెలకు 12,400 రూపాయలు వేతనం ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కలదని, అభ్యర్థులు పాల్వంచలో పనిచేయవలసి ఉంటుందని, ఈ క్షనా హెూమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు,కేర్ టేకర్స్ గా 50 పోస్టులు కలవని, వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు ఉండాలని,పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ ఏబుల్ టు హ్యాండిల్ పేషంట్ మరియు ఎబుల్ టూర్ లెర్న్, అభ్యర్థి బరువు 40 కేజీలు ఉండాలని, నెలకు వేతనం రూపాయలు 13 వేల నుండి 20,000 వరకు ఉంటుందని ,అలాగే అదే కంపెనీలో నర్స్ పోస్టులు 20 కలవని, వయస్సు 18 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, అభ్యర్థులు ఏఎన్ఎం/జి ఎన్ ఎం కోర్సుతోపాటు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ/వార్డ్ లలో పనిచేసిన అనుభవం ఉండాలని, నెలసరి వేతనం 18 వేల నుండి 35 వేల రూపాయల వరకు ఉంటుందని, అభ్యర్థులు హైదరాబాదులో పని చేయవలసి ఉంటుంది అని ఆయన అన్నారు. అలాగే వెబ్ మొబైల్ అప్లికేషన్ పోస్ట్ కొరకు ఆడవారికి మాత్రమే ఇంటర్ లేదా ఆపై చదువు ఉండాలని, అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలు ఉండాలని వీరు వై టి సి భద్రాచలంలో పనిచేయాలని, బ్యూటీషియన్ పోస్ట్ కొరకు ఆడవారు మాత్రమే, వయసు 18 నుండి 30 సంవత్సరాలు ఉండాలని, పదవ తరగతి లేదా ఆపై చదువు ఉండి ఐ టి సి ప్రథమ్ భద్రాచలం లో పనిచేయాలని, అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ పోస్ట్ కొరకు అభ్యర్థుల వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు ఉండాలని, ఆడవారు ,మగవారు అప్లై చేసుకోవచ్చు అని, పదవ తరగతి ఆపైన చదివి ఉండాలని, వీరు ఐ టి సి ప్రథం బూర్గంపాడు లో పని చేయాలని, సీసీటీవీ టెక్నీషియన్ పోస్టులు కొరకు మగవారు అప్లై చేసుకోవచ్చు అని ,వయసు 18 నుండి 35 సంవత్సరాలు ఉండాలని, పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినవారు అప్లై చేసుకోవచ్చని, వీరు ఆర్ఎస్ ఈ టి ఐ ఖమ్మం నందు పనిచేయాలని ఆయన అన్నారు.

ఆసక్తిగల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 23 నాడు ఉదయం 9 గంటలకు భద్రాచలం లోని ఐటిడిఏ ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్కు హాజరు కావాలని, ఇతర వివరముల కొరకు 8143840906,6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# బిసి గణన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 19:**మొన్న తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ కుల గణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు రాష్ట్రంలో తక్షణమే బీసీ కులగలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ గణన తర్వాత బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ కమిటీ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి కులగనన నిర్వహిస్తామని వరంగల్ ఎన్నికల ప్రచారంలోను రాహుల్ గాంధీ చాలా స్పష్టంగా చెప్పారని, అదేవిధంగా కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో కూడా తాము అధికారంలోకి రాగానే బీసీ కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా జాజుల గుర్తు చేశారు. ఇదే సమయంలో ఢిల్లీలో రాహుల్ గాంధీతో మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జరిగిన బీసీ సంఘాల భేటీలో కూడా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన చేపట్టవలసిన అవశ్యకతను వారి వారి దృష్టికి తీసుకపోయామని ఆయన తెలిపారు. ఇంకో 10 రోజుల్లో రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగిస్తున్నందున గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుందని ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా బిహర్ రాష్ట్ర తరాహాలోనె తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమగ్ర కులగనన చేపట్టిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని జాజుల డిమాండ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే గత టీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వంలో కూడా బీసీల రాజకీయ రిజర్వేషన్లకు అన్యాయం జరుగుతుందని సర్పంచు ఎంపీటీసీ జడ్పిటిసి కౌన్సిలర్ కార్పొరేటర్లు కూడా బీసీలు కాకుండా పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి జనాభా దామాశి ప్రకారం రిజర్వేషన్లు కల్పించి బీసీల విషయంలో మాత్రం 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 18 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే బీసీలకు ప్రజాప్రతినిధులు ఎలా అవుతారని అని ప్రశ్నించారు. రాజకీయ రంగంలో కూడా బీసీల దామాషా పద్ధతిన రాజకీయవాట దక్కాల్సిందేనని బీసీ గణన నిర్వహించి బీసీ రిజర్వేషన్ పెంచిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన మరొకసారి పునర్ఘతించారు. ఈకార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మునుకుంట్ల సత్యనారాయణ, సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్వి యాదయ్య,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సిలువేరుశ్రీను, బీసీ సంక్షేమ సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఆదిమూల శంకర్, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు అలే చిరంజీవి మల్లారెడ్డిగూడెం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు సుర్వి సురేష్ గౌడ్, గంగాపురం హరిశంకర్ , బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల అధ్యక్షుడు బొలెపల్లి లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ, తెరాస పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, జనసేన పార్టీ నాయకులు తూర్పునూరి లింగస్వామి గౌడ్, బీసీ యువజన సంఘం మండల ఉపాధ్యక్షుడు కొల్లూరు నవీన్, ప్రధాన కార్యదర్శి కొత్త బాను, తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి, నకరికంటి సతీష్, చండూరు మండల అధ్యక్షుడు మధు, కిషోర్ గౌడ్, శ్యామ్, పవన్, శివ, సాయిరాం, నవీన్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, ఆద్యయన పరిరక్షణ సదస్సుకు హాజరైన మంత్రి జూపల్లి



రాష్ట్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** నాంపల్లి తెలుగు విశ్వ విద్యాలయంలో ఆధ్య కళ మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కృతి, ఆద్యయన పరిరక్షణ సదస్సుకు శుక్రవారం సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు ఆధ్య కళ సేకరించిన 3,500 కళా ఖండాలను మంత్రి జూపల్లి ఆసక్తిగా తిలకించారు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ జయధీర్ తిరుమల మంత్రి జూపల్లి కి వాటి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ , డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి " జూపల్లి" ని కలిసిన ప్రొఫెసర్ కోదండరాం

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాసంలో తెలంగాణ ఉద్యమకారుడు, ప్రొఫెసర్ కోదండరాం శుక్రవారం మంత్రి జూపల్లి నీ మర్యాదపూర్వకంగా కలిసి పుచ్చగుచ్చం తో మంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీశ్రీశ్రీ.సంత్.సేవాలాల్ మహారాజ్. జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలి



- **లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు.దశరథ్ నాయక్**

**జనవరి 19, తల్లాడ, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** శుక్రవారం తల్లాడ మండల కేంద్రంలోని మల్సూర్ తండా. గ్రామంలో. తల్లాడ మండల అధ్యక్షుడు. రవి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్.దశరథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దశరథ్ నాయక్.మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవంగా కొలువబడుతున్న . శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్. జయంతిని ఫిబ్రవరి 15న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు ఈ విషయమై గత ప్రభుత్వం పై ఎన్నో ఉద్యమాలు ప్రగతి భవన్ ముట్టడికి ప్రయత్నించగా టిఆర్ఎస్ ప్రభుత్వం పలువురిని అరెస్టు చేసిందన్నారు . మాపై అక్రమ కేసులు పెట్టారన్నారు . ఈ విషయమై ప్రభుత్వం నుండి ఇప్పటివరకు సానుకూల స్పందన లేదు. కావున మీరు అధికారంలో వచ్చిన మొదటి పండుగ కాబట్టి సెలవుదినంగా ప్రకటించాలని కోరుచున్నాము అన్నారు .

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. రాష్ట్ర కార్యదర్శి . గూగలోతు.కృష్ణా నాయక్. తల్లాడ మండల అధ్యక్షుడు భూక్య. రవి నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు. నందా నాయక్. రామకృష్ణ నాయక్. భాషా నాయక్. బాబా నాయక్. సోటి బాయి బద్రిబాయి లక్ష్మీబాయి లక్ష్మీకాంతాబాయి. వాలీబాయి దేవి బాయి .బుజ్జి బాయి. తులసి బాయా పద్మ బాయి. వాలీబాయి.సక్రియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిపై కోటి ఆశలు పెట్టుకున్న మంథని ప్రజలు

**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 19:**మంథని నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగిన దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఐదుసార్లు మంథని ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడుల కొరకు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. మంథని నియోజకవర్గంలో నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉండడం విద్య, ఉపాధి నిమిత్తం యువతలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని బయటకు తీసే విధంగా క్లస్టర్లని ఏర్పాటు చేసి, వారికి ఉపాధి కల్పించే విధంగా మంథనిలో పరిశ్రమలను ఏర్పాటు చేయడం మంథని పట్టణం లో ఉన్నటువంటి అభివృద్ధికి నోచుకోని పనులను సైతం తనదైన శైలిలో అభివృద్ధి చేయాలని గోదావరి నది పరివాహక ప్రాంతం మీదగా నూతనంగా బ్రిడ్జి నిర్మించి నియోజకవర్గంలోని దేవాలయాలను ఆధునీకరించాలని రామగిరి ఖిల్లా, బహుగుల్లా ప్రాంతాలను పర్యాటక క్షేత్రాలుగా ఏర్పాటు చేయడం, మెరుగైన వైద్యం అందించడం కొరకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని మంథని ప్రజలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై కోటి ఆశలు పెట్టుకున్నారని ఆ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మైదుపల్లిలో పెద్దమ్మ తల్లి పట్నాలు



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 19:**మంథని మండలంలోని మైదుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద బోనాలు పట్నాల కార్యక్రమాన్ని వేల్పుల వంశస్థులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్నాలు వేయడం బోనాలు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని, కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా, ఉద్యోగం, సంతాన సౌభాగ్యం కలిగించే మహిమ గల పెద్దమ్మ తల్లి శక్తి స్వరూపిణిగా పేరుగాంచిందని, కుల, మత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారు పెద్దమ్మ తల్లి దేవాలయం వద్దకు వచ్చి వారి కోరికలను తీర్చాలని, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని గ్రామ పెద్దలు చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలు వచ్చి పెద్దమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

# పశువులకు మేతవేయడానికి అని చెప్పి వెళ్లి కానరాకుండా పోయిన వ్యక్తి

- **కొత్తూరు మున్సిపాలిటీలోని కుమ్మరిగూడెంలోని గోధుమ కుంట చెరువులో ఘటన**
- **ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం**







**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 19:( సి కె న్యూస్ )**చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. ఈ సంఘటన కొత్తూరు మున్సిపాలిటీలోని కుమ్మరిగూడెంలో జరిగింది. కొత్తూరు తాహసిల్దార్ జానకి వివరాల ప్రకారం.. కుమ్మరిగూడ కు చెందిన మైలారం ఈశ్వర్ గౌడ్ గురువారం రాత్రి తన పశువులకు మేతవేయడానికి వెళ్ళాడు. అయితే పక్కనే ఉన్న గోధుమ కుంట చెరువులో అప్పుడప్పుడు చేపలు పట్టడానికి వెళుంటాడు. గురువారం రాత్రి కూడా వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఎన్డీఆర్ఎఫ్ బృందం శుక్రవారం మధ్యాహ్నం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయి. తాసిల్దార్ జానకి,సీఐ నరసింహారావు, ఆర్ఐ రాంబాబు ఆధ్వర్యంలో గాలింపు చర్యలను పర్యవేక్షించారు. అయితే శుక్రవారం సాయంత్రం వరకు కూడా మైలారం ఈశ్వర్ గౌడ్ కు సంబంధించిన ఎలాంటి ఆచూకీ కూడా లభించలేదు.